దర్శనండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టుకు భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


సురేష్ కమ్యూనికేషన్స్
CSC
పాన్ కార్డు, పాస్‌పోర్టు | ఎ.ఎస్.యం రిజిస్ట్రేషన్ & రెన్యూవల్
డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్స్ | రైల్వే టికెట్లు బస్ టిక్కెట్లు రిజర్వేషన్
మనీ ట్రాన్స్‌ఫర్, మనీ విత్‌డ్రా | బైక్, కారు, ఆటో, ఇన్సూరెన్స్
ఆర్.టి.ఎ సర్వీసెస్ | ఆన్‌లైన్ జాబ్ & ఎగ్జామ్ అప్లికేషన్స్
జి.యస్.యం, ఐ.ఎస్.ఐ | లైఫ్ సర్టిఫికెట్లు
డోర్ నెం. 14-5-16, లేపాక్షి ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ - 03


| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 122 | ది. 14-8-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 122 | Date : 14-8-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# రాజధానికి రాజమార్గం సీడ్ యాక్సెస్

- అమరావతి నిర్మాణంలో మొదటి మెట్టు
- ఐదు కాన్సెప్టులతో దేశం మెచ్చిన రాజధానిగా అమరావతి
- స్టీల్ బ్రిడ్జి, సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాయపూడిలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవన సముదాయం పరిశీలన





**అమరావతి,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభంతో రాజధాని అమరావతికి రాజమార్గం ఏర్పాటు అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో, అమరావతి నిర్మాణంలో ఇది మొదటి మెట్టు అని సీఎం స్పష్టం చేశారు. ఉండవల్లి వద్ద రాజధాని అమరావతిని విజయవాడ - మంగళగిరి - గుంటూరులతో కలిపే కలిపే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ-3ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రహదారిని అనుసంధానించేలా బకింగ్ హామ్ కాలువపై నిర్మించిన స్టీల్ బ్రిడ్జిలను కూడా సీఎం ప్రారంభించారు. వీటి ప్రారంభానికి సూచికగా ఉండవల్లి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రులు పి.నారాయణ, నాదెండ్ల మనోహర్‌లతో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాయపూడి నుంచి వెంకటపాలెం- పెనుమాక మీదుగా ఉండవల్లి వరకూ సీడ్ యాక్సెస్ రహదారిని సీఆర్డీఏ నిర్మించింది. స్టీల్ బ్రిడ్జిలను ప్రారంభించటంతో రాజధాని నగరానికి మెరుగైన కనెక్టివిటీ వచ్చినట్టైంది. మూడో దశలో మణిపాల్ ఆస్పత్రి సమీపంలో జాతీయ రహదారి 16కు అనుసంధానించేలా ప్రణాళిక చేశారు. దీనికి రూ.1,519 కోట్ల వ్యయం కానుంది. స్టీల్ బ్రిడ్జిలతో పాటు సీడ్ యాక్సెస్ రహదారిని సీఎం కాలినడకన తిరిగి ఆసాంతం పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ... "రాష్ట్రాభివృద్ధి విజన్‌కు అమరావతి నగర నిర్మాణం మొట్టమొదటి సక్సెస్. తెలుగు జాతి గర్వపడేలా ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణం జరిగింది. విభజన తర్వాత రాష్ట్రం నష్ట పోయింది. రాజధాని కూడా లేకుండా పోయింది. 25 పార్లమెంటు స్థానాల్లో మధ్యలో ఉన్న గుంటూరు జిల్లాలో రాజధాని పెట్టాలని ఆనాడు సంకల్పించాం. విస్తృత చర్చల తర్వాత మాపై విశ్వాసంతో రైతులు రాజధాని నిర్మాణం కోసం ముందుకు వచ్చి భూములు ఇచ్చారు. రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులందరికీ పాదాభి వందనం చేస్తున్నాను. రైతులది త్యాగం కాదు స్ఫూర్తి. సింగపూర్ అమరావతి బృహత్ ప్రణాళికను ఉచి తంగా ఇచ్చి సహకరిం చింది. గత పాలకులు ప్రజలతో పాటు సింగపూర్ ప్రతినిధులను కూడా వేధింపులకు గురిచేశారు. ప్రభుత్వ కాంప్లెక్సు భవనాలు ప్రత్యేకంగా ఉండాలని ప్రముఖ ఆర్కిటెక్టులతో డిజైన్లు చేయించాం. కొందరు గ్రాఫిక్స్ అంటూ ఎగతాళి చేశారు. ఆ గ్రాఫిక్స్ నిజం అవుతుంటే ఎగతాళి చేసిన వాళ్లంతా తలలు దించుకోవాలి. అమరావతితో పాటు అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి వికేంద్రీకరించేలా ప్రణాళికలు చేశాం. అసెంబ్లీలో రాజధాని 40 వేల ఎకరాలు కావాలన్న వ్యక్తి తర్వాత మూడు రాజధానులని మాట తిప్పేశాడు. 2019-24 మధ్య రైతుల ఉద్యమాన్ని చరిత్ర మర్చిపోదు. అమరావతితో పాటు రాష్ట్రం అంతటా అభివృద్ధి కావాలన్నదే నా ఆకాంక్ష. అమరావతిని ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నాం. "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**రాజధాని నిర్మాణంలో ఐదు కాన్సెప్టులు..** "అమరావతి రాజధానికి రాజమార్గం సీడ్ యాక్సెస్ రోడ్డు అందుబాటులోకి వచ్చేసింది. నగర నిర్మాణంలో ఇది ప్రారంభం మాత్రమే. మూడో దశలో ఇది తాడేపల్లి వద్ద జాతీయ రహదారికి కనెక్టు అవుతుంది. అమరావతి రాజధాని పూర్తి కాలుష్య రహిత నగరంగా మారుతుంది. డీప్‌టెక్ క్యాపిటల్ గా దీనిని తయారు చేస్తున్నాం. ఐదు ముఖ్యమైన అంశాలతో రాజధాని నిర్మాణం చేపడుతున్నాం. నో పోల్స్, బ్లూ, గ్రీన్, గ్రీన్ ఎనర్జీ, క్వాంటం డీప్ టెక్ లాంటి ఐదు కాన్సెప్టులతో నిర్మాణం జరుగుతోంది. ఏఐ, క్వాంటం కంప్యూటర్ వ్యాలీగా అమరావతి మారుతుంది. టాప్ 5 నగరాల్లో ఒకటిగా తయారవుతుంది అమరావతి, మంగళగిరి-తాడేపల్లి, గుంటూరు, విజయవాడ కార్పొరేషన్లు రాజధాని పరిధిలోనే ఉంటాయి. 190 కిలోమీటర్ల అవుటర్, 96 కిలోమీటర్ల ఇన్నర్ రింగురోడ్డు మంజూరు చేసిన కేంద్రానికి ధన్యవాదాలు. 2028 నాటికి భారత్ మెచ్చిన రాజధానిగా అమరావతిని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తాం. సింధూ నాగరికత తరహాలోనే రాజధాని నగరంలో సీడ్ యాక్సెస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నాయి. ఇక అమరావతి అన్ స్టాపబుల్. రాజధాని లో నిర్మిస్తున్న రోడ్డును అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నించారు. ఈ తరహా వ్యక్తులతో రాష్ట్రానికి చాలా ప్రమాదం. రాష్ట్రాభివృద్ధి కోసం నిర్దుష్టమైన లక్ష్యాలను పెట్టుకుంటున్నాం". అని సీఎం అన్నారు.

**జెండా- సాధించాల్సిన అజెండాతో సంకల్పం..** "2047 నాటికి ఏపీని స్వర్ణాంధ్ర చేయాలన్న సంకల్పం తీసుకున్నాం. ప్రజలు వ్యక్తులుగా మీరేం సంకల్పం తీసుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చేతిలో జాతీయ జెండా, మనస్సులో అజెండాతో సాధించాల్సిన లక్ష్యాన్ని సంకల్పం చేయండి. అనునిత్యం మీ సంకల్పాన్ని నెరవేర్చుకునే ఆలోచనలు చేస్తే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్యం అవుతుంది.

## ప్రతిపక్షాల ఆందోళనల మధ్య ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

- 12 కీలక బిల్లులకు ఆమోదం
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారంతో ముగిశాయి. మొత్తం 19 రోజుల పాటు సాగిన ఈ సమావేశాల ముగింపు సందర్భంగా లోక్‌సభ, రాజ్యసభలు 'వందేమాతరం' గీతాలాపన అనంతరం నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ సమావేశాల కాలంలో పార్లమెంట్ ఉభయ సభలు మొత్తం 12 కీలక బిల్లులకు ఆమోదం తెలిపాయి. తదుపరి సమావేశాల్లో సభ్యులు మరింత మెరుగ్గా పనిచేసి ప్రజాసమస్యలపై చర్చించాలని రాజ్యసభ చైర్మన్ పిలుపునిచ్చారు. సమావేశాల చివరి రోజున ప్రతిపక్షాల ఆందోళనలు, నినాదాల మధ్యే రాజ్యసభ మైన్స్ అండ్ మినరల్స్ సవరణ బిల్లు - 2026'ను ఆమోదించింది. అంతకుముందు రోజు (బుధవారం) లోక్ సభ ఆమోదించిన ఈ బిల్లుపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చర్చకు సమాధానమిచ్చారు. కేంద్రం విచారణాధికారాలు లేదా నిబంధనలకు లోబడి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలు ఖనిజ హక్కులు, భూములపై పన్నులు, సెస్సులు విధించేలా ఈ బిల్లు పరిమితులు విధిస్తుందన్నారు. మరోవైపు లోక్ సభ లో ప్రతిపక్షాల నిరసనలు మిన్నంటాయి. గురువారం ఉదయం 11 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలోకి రాగానే.. క్షమాపణ చెప్పాలి, లాఠీఛార్జ్‌కు ఆదేశించింది ఎవరు? అని ప్రశ్నిస్తూ ప్రతిపక్ష ఎంపీలు తీవ్రస్థాయిలో నినాదాలు చేశారు. అధికార పక్ష ఎంపీలు సైతం నినాదాలు చేయగా, అమిత్ షా వారిని శాంతించి సీట్లలో కూర్చోవాలని సైగ చేయడంతో ఎన్డీయే ఎంపీలు మౌనంగా కూర్చున్నారు. ప్రతిపక్షాల నిరసనలు, నినాదాల మధ్యే ప్రధాని నరేంద్ర మోదీ కూడా సభకు చేరుకున్నారు. అనంతరం వందేమాతర గీతాన్ని ఆలపించగా.. స్పీకర్ లోక్ సభ ను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## విద్యుత్ సంస్థలపై రుణ భారం తగ్గించేలా నిరంతర చర్యలు

- విద్యుత్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- డిజిటల్ ట్విన్, అసెట్ హెల్త్ ఇండెక్స్‌పై ముఖ్యమంత్రి ప్రశంసలు



**అమరావతి,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి సామర్ధ్యాన్ని పెంచడంతోపాటు, తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చేలా సమగ్ర ప్రణాళికలను తయారుచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలోని 130 రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలన్నారు. పోలవరం వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటుపై వచ్చిన ప్రతిపాదన ప్రస్తావనకు వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి ఈ సూచన చేశారు. ఈ మేరకు అధ్యయనం చేయడంతోపాటు... ఎకనమిక్ ఫీజిబిలిటీపై స్టడీ చేయాలన్నారు. ఇక ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఉన్నందున్న వివిధ రిజర్వాయర్లు.. ప్రాజెక్టుల్లో విద్యుత్ ఉత్పత్తి కష్టసాధ్యం కావచ్చునే అంశాన్ని ప్రస్తావిస్తూ... విద్యుత్ ఉత్పత్తికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామికీకరణ వేగం పుంజుకోవడంతో పాటు... ప్రతి ఆరేళ్లకూ విద్యుత్ వినియోగం రెట్టింపు అవుతుందని... దానికి అనుగుణంగా ఉత్పత్తి సామర్ధ్యాన్ని పెంచే ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అదే సమయంలో విద్యుత్ పంపిణీ నష్టాలను మరింత తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు.

**సోలార్ విద్యుత్‌పై మరింత దృష్టి..** సౌర విద్యుత్ ఉత్పత్తిని వీలైనంత మేర పెంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పీఎం సూర్యఘర్ కింద 6 లక్షల సోలార్ కనెక్షన్లను సెప్టెంబరు నాటికి ఇన్‌స్టాల్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాన్ సూర్య ఘర్ కింద మరో 3 లక్షల కనెక్షన్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. వీటితో పాటు మరో 10 లక్షల కనెక్షన్ల కోసం కేంద్రానికి దరఖాస్తు చేయాలని చెప్పారు. ఇక కుసుమ్ పథకం కింద లక్ష్యాన్ని పూర్తిచేస్తూనే, అదనంగా 2,000 మెగావాట్ల సామర్ధ్యం కోసం కేంద్రాన్ని కోరాలని సీఎం సూచించారు. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ వంటి వనరులను సమన్వయం చేసుకుని తక్కువ ధరకు, నిరంతర విద్యుత్ అందించే వ్యవస్థను రూపొందించాలని సూచించారు.

## అలిగిన డిప్యూటీ సీఎం పవన్?

- ఫలించని మంత్రి నారాయణ రాయబారం.!
- అదే సమయంలో అమరావతి వదిలి విశాఖకు వెళ్లిన డిప్యూటీ సీఎం



**విజయవాడ, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి అలిగారా ? సీఎం చంద్రబాబుతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి అందుకే దూరంగా ఉన్నారా ...? నిన్న మంత్రి నారాయణ స్వయంగా వెళ్లి ఆహ్వానించినా పవన్ కోపం తగ్గలేదా ?, అందుకే ఇవాళ విశాఖలో ఏనుగుల దినోత్సవ కార్యక్రమానికి వెళ్లిపోయారా.. ? ఇప్పుడు అమరావతిలో ఇదే చర్చ జరుగుతోంది. ఇవాళ అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డుతో పాటు పలు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. వీటికి సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు కూడా హాజరయ్యారు. వీటికి రావాలని ప్రభుత్వం అధికారికంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కూడా ఆహ్వానం పంపింది. అయినా ఆయన మాత్రం హాజరు కాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్ ఇంత కీలకమైన కార్యక్రమానికి రాకపోవడం ఏంటన్న చర్చ జరుగుతోంది. ఇవాళ అమరావతి స్టీల్ బ్రిడ్జ్, ఎమ్మెల్యేల క్వార్టర్లు, సీడ్ యాక్సిస్ రోడ్డును సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అయితే ఈ కార్యక్రమాలన్నీ ముందుగానే తెలిసినా పవన్ మాత్రం.. ఉదయాన్నే విశాఖలో మరో కార్యక్రమం పెట్టుకుని వెళ్లిపోయారు. నిన్న పవన్ తో రాయబారానికి మంత్రి నారాయణ వెళ్లి చర్చించినట్లు తెలుస్తోంది. అయినా పవన్ కళ్యాణ్ మాత్రం వెనక్కి తగ్గలేదు. దీనికి బదులు విశాఖపట్నంలో నిర్వహించిన ఏనుగుల దినోత్సవంలో పవన్ పాల్గొన్నారు. ఇప్పటికే అమరావతిలో జరిగిన గత మూడు కేబినెట్ భేటీలకు పవన్ కళ్యాణ్ వివిధ కారణాలతో దూరంగా ఉన్నారు. ఇప్పుడు అదే అమరావతిలో కీలకమైన రోడ్డు, భవనాల ప్రారంభోత్సవానికి పవన్ రాకపోవడం చర్చనీయాంశమైంది. దీనిపై కూటమి పార్టీలన్నీ మౌనంగా ఉన్నాయి.


## వేలం ప్రకటన

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**
E. P. No.84 / 2025
in
O.S.No. 302 / 2025
Between :
బలగం శ్రావణి ------D. Hr
మరియు
ఒడుగు నాంచారయ్య ------J. Dr

పై నెంబరు డిక్రీ బాకీని రాబట్టుకునే నిమిత్తం J. Dr యొక్క సంపూర్ణస్వాధీన హక్కు భుక్తములలో గల యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని ది. 18-09-2026న ఉదయం గం. 10.30ని. ల నుండి పై కోర్టు వారి యెదుట వేలంవేయబడును. కావున పాడుకొనదలచినవారు సదరు వేలం పాటలో పాల్గొని వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును.

**షెడ్యూలు :**
కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా మచిలీపట్నం , బందరుకోట , మున్సిపల్ వార్డు నెం. 31 లోని D. No.31 / 133 నందు గల చ. గ. 161 ల ఖాళీ ఇంటి స్థలమునకు గల హద్దులు : **తూర్పు** : మేరీ W/o.కన్నెర్ల ఆంజనేయులు గారి ఇల్లు మరియు స్థలము -అ.30లు, **దక్షిణం** : పేపేటినరసింహారావు గారి ఇల్లు మరియు స్థలము- అ.56లు, **పడమర** : రాజ వీధి -అ. 31లు, **ఉత్తరం** : పేరం భాగ్యం ఇల్లు మరియు స్థలం -అ. 49లు.
**D.Hr విలువ : Rs. 5, 00,000/-**
**అమీనా విలువ : Rs.10,00,000/-**
**మార్కెట్ విలువ : Rs.6,44,000/-**
(శ్రీ కోర్టు వారి యుత్తర్వుల ప్రకారం)
**సోడిశెట్టి బాలాజీరావు**
D. Hr **తరపున న్యాయవాది**
**మచిలీపట్నం.**

**మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**
OS No : 768/2023
Between :
State Bank of India,
Madhura Nagar Branch
Rep by its Branch Manager
Madhura Nagar,
Vijayawada-520011
--------Plaintiff
And
Nunna Venkata Mahesh
S/o Nageswara Rao,
Quarter No: 655/F,
Railway Station,
Wynchipeta,
Vijayawada – 520001.
--------Defendant

పై నెంబరు దావా వాది బ్యాంకు వారు మీపై పై కోర్టులో రూ.4,13,620-00 లు మరియు ఖర్చులు వగైరాలు రాబట్టు కొనుటకు వాది బ్యాంకు వారు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనే నిమిత్తము ది.29-9-2026వ తేది ఉదయం 10.30 ని॥లకు స్వయముగా గాని లేక న్యాయ వాది గారి ద్వారా హాజరై ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
**ఇట్లు**
**డాక్టర్ ధారా సత్యనారాయణ**
**వాది బ్యాంకు తరపు న్యాయవాది**
**డాక్టర్ కడియాల బుచ్చిబాబు రోడ్డు,**
**మొగల్‌రాజపురం,**
**విజయవాడ-520010**
**సెల్ నెం: 9440320435**
విజయవాడ
10-08-2026


## చర్చి పాస్టర్‌కు పోక్సో కేసులో కఠిన కారాగార శిక్ష

**విజయవాడ లీగల్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** మైనర్ బాలికలతో అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో చర్చి పాస్టర్‌కు 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 30వేలు జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.జయలక్ష్మి గారు గురువారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే.. మాచవరం పోలీసుస్టేషన్ పరిధిలోని ఫిర్యాదిరాలి కుమార్తె (10 సం) మరియు మరో ఇద్దరు మైనర్ బాలికల(11 సం, 10 సం)తో ఇంటి సమీపంలోని చర్చి ఫాదర్ అసభ్యకరంగా ప్రవర్తించినట్లు 2020 మార్చి 19వ తేదీన పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. విచారణలో చర్చి ఫాస్టర్ (56) గత కొంతకాలంగా మాచవరం పోలీస్ స్టేషన్ సమీపంలోని చర్చి నందు ఫాస్టర్ గా చేస్తున్నారు. చిన్న పిల్లలకు ప్రతి ఆదివారం సాయంత్రం సండే స్కూల్ నిర్వహిస్తున్నారు. ఫిర్యాదిరాలి కుమార్తె మరియు మరో ఇద్దరు మైనర్ బాలికలు కలిసి సాయంత్రం సండే స్కూల్ కు వెళుతుండేవారు. నిందితుడు సదరు చర్చిలోని పై రూంకి (2వ ఫ్లోర్ కి) తీసుకువెళ్లి సదరు బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఈ విషయం ఎవరికైనా చెపితే చంపుతానని బెదిరించాడు. అప్పటి నుండి సదరు బాలికలు సండే స్కూల్ కి వెళ్ళడానికి భయపడుతూ జరిగిన విషయం తల్లికి తెలిపారు.

దర్యాప్తులో విజయవాడ మాచవరం ఏరియాకు చెందిన చర్చి ఫాస్టర్‌ను అదుపులో తీసుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గద్దం రాజేశ్వరరావు, సీఎంఎస్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్‌రావు, మాచవరం ఇన్‌స్పెక్టర్ చంద్ర శేఖర్ మరియు సి ఎం ఎస్ సిబ్బంది పర్యవేక్షణలో మొత్తం 14 మంది సాక్షులను విచారించారు. విచారణలో నిందితుడిపై నేరం రుజువుకావడంతో గురువారం న్యాయమూర్తి పైవిధంగా తీర్పునిచ్చారు. న్యాయమూర్తి బాధిత మైనర్ బాలికలకు ఒకొక్కరికి లక్ష రూపాయల చొప్పున నష్ట పరిహారం అందించాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆధారిటీని ఆదేశించారు.


## ఒరిజినల్ దస్తావేజు పోయినది

నేను పి. కనక దుర్గ, ప్లాట్ నం. 48, గురునానక్ నగర్, విజయవాడ -- 520008లో నివసిస్తున్నాను. విజయవాడ గాంధీనగర్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్ నం. 736/1979 గల నా ఒరిజినల్ దస్తావేజు జిరాక్స్/ఫోటోకాపీ తీయించుకోవడానికి 21.07.2026 న పటమట సెంటర్‌లోని ఒక జిరాక్స్ షాపుకు తీసుకెళ్లాను. జిరాక్స్ షాపు నుండి తిరిగి వచ్చిన తరువాత నా వద్ద ఒరిజినల్ దస్తావేజు లేదని గమనించాను. జిరాక్స్ షాపులో, మార్గమధ్యంలో మరియు నా నివాసంలో కూడా ఒరిజినల్ దస్తావేజు కోసం పూర్తిగా వెతికాను. అయినప్పటికీ ఆ పత్రం ఆచూకీ లభించలేదు. జిరాక్స్ సెంటర్ కు వెళ్లి,తిరిగి వస్తున్న సమయంలో ఒరిజినల్ దస్తావేజు ఎక్కడైనా పొరపాటున పడిపోయి ఉండవచ్చుననీ భావిస్తున్నాను. డాక్యుమెంట్ ఒరిజినల్ దస్తావేజు నా ఆస్తికి సంబంధించిన ముఖ్యమైన హక్కు పత్రం రిజిస్టర్ డాక్యుమెంట్ నం. 736/1979. కనుక ఈ దస్తావేజును ఎవరికీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుట గాని జరిగి ఉండలేదని ఇందుమూలంగా తెలియజేయుచున్నాను.

**ఫోన్ :- 9440745051**


## మాషా అల్లా యండి అంకుశం భార్యకు రిమాండ్

**విజయవాడ లీగల్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** స్క్రబ్బర్స్ తయారీ మిషన్లలో పెట్టుబడుల పేరుతో భారీగా మోసం చేసిన కేసులో మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్ యండి పసుపులేటి అంకుశం భార్య పసుపులేటి సుమకు ఈనెల 25వ తేదీవరకు రిమాండ్ విధిస్తూ 2వ అదనపు జ్యుడీషియల్ చీఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. వివరాల్లోకి వెళితే... ఇంటి వద్ద నుండే మహిళలు, నిరుద్యోగులు మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్ ద్వారా గ్రీన్ మ్యాట్ రా మెటీరియల్‌ను తీసుకొని, వారిచ్చే స్క్రబ్బింగ్ మిషన్ల ద్వారా స్క్రబ్ చేసి వాటిని తిరిగి ఆ కంపెనీకి ఇచ్చే ఒప్పందంతో మిషనరీ కొరకు లక్ష రూపాయలు, రా మెటీరియల్ కొరకు 30వేలు డిపాజిట్ చేయాలన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో నగదు లావాదేవీలకు సంబంధించి కీలకంగా వ్యవహరించిన ఎ5 నిందితురాలు పసుపులేటి సుమను బుధవారం రాత్రి సత్యనారాయణపురం పోలీసులు అరెస్టు చేశారు. గురువారం విచారణ అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించి న్యాయస్థానంలో హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి రిమాండ్ విధించగా, విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

## ఆందోళన వద్దు...

- అర్హులందరికీ 'నేతన్నల సేవలో..' అందిస్తాం
- కొత్త దరఖాస్తుదారులకు ఈనెల 20లోగా ఆర్థిక సాయం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**అమరావతి,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** నేతన్నల సేవలో పథకం కింద అర్హులందరికీ ఆర్థిక సాయం అందిస్తామని, సాంకేతిక కారణాల రీత్యా కొందరికి ఇంకా నగదు జమ కాలేదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. నేతన్నలకు ఆర్థిక మేలు కలుగజేయాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు నేతన్నల సేవలో పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే పలువురు నేతన్నలకు రూ.25 వేల ఆర్థిక సాయం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామన్నారు. మిగిలిన వారికి కూడా ఆర్థిక సాయం అందజేస్తామని, అర్హులైన నేతన్నలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఇటీవల వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, వారికి ఈ నెల 20వ తేదీలోగా ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించారు.

## శ్రీ శ్రీ కళాశాల మెయిన్ క్యాంపస్ నందు ప్రారంభమైన మొబైల్ ఆధార్ సేవలు



**విస్సన్నపేట,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ శ్రీ విద్యాసంస్థల మెయిన్ క్యాంపస్ నందు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొబైల్ ఆధార్ కేంద్రాన్ని విస్సన్నపేట క్లస్టర్ ఇంచార్జి నెక్కలపు శ్రీనివాసరావు (డాబా శ్రీను ) పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ విద్యాసంస్థల పార్ట్నర్ ఆర్ పి, ప్రిన్సిపాల్ హరి తదితరులు పాల్గొన్నారు. విద్యా సంస్థల సహాయ సహకారాలతో మొబైల్ ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని విద్యార్థులు చదువుకునే కేంద్రంలోని ఆధార్ సేవలు అందించాలన్న ఆలోచన ప్రభుత్వానికి రావడం విద్యార్థిని విద్యార్థులకు గొప్ప వరమని ఆయన చెప్పారు. కాలము మరియు నగదు పొదుపు చేసినట్లేనని దాబా శ్రీను అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఆధార్ తో సెల్ ఫోను నెంబర్ లింక్ తో పాటు తప్పొప్పులు మరియు అడ్రస్ మార్పులు తప్పనిసరి కావడంతో ఆధార్ సెంటర్ లను విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో సేవలు అందిస్తున్నట్లు డాబా శీను తెలియజేశారు.

## వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పి.ఎల్.పి. కి అభినందన



**మార్కాపురం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** మాజీ శాసనసభ్యులు మార్కాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి అన్నా రాంబాబు సహకారంతో ఆంధ్రప్రదేశ్ యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సిపి ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బీసీ వింగ్ కు నూతనంగా నియమితులైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ ని కలిసి అభిమానులు,ఆత్మీయులు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతున్నారు. బుధవారం కూడా పి.ఎల్.పి. నీ బీసీవై పార్టీ మార్కాపురం నియోజకవర్గ నాయకులు , ప్రముఖ న్యాయవాది ఎర్ర గొర్ల విజయ వర్ధన్ యాదవ్,ఎర్రగొండపాలెం నియోజకవర్గ నాయకులు ఆత్మారాం యాదవ్, జిల్లా బీసీవై యువజన నాయకులు కాటంరాజు యాదవ్ రజక సంఘం యువజన విభాగం నాయకులు సుబ్రహ్మణ్యం, యాదవ యూత్ జిల్లా కార్యదర్శి పొట్టెండ్ల రమణ యాదవ్ కలసి అభినందనలు తెలిపారు.

## భవిష్యత్తు ఆలోచనతో ముందుకు వస్తున్న బీమా కంపెనీలు



**విస్సన్నపేట,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** వాహన యజమానులు పార్టీ ఇన్సూరెన్స్ లేకపోతే వాహనాలలో పెట్రోల్ పోసే పరిస్థితి ఉండకూడదని ఆ విధంగా పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించాలని జస్టిస్ సంజయ్ కరోల్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ ధర్మాసనం దిశా నిర్దేశం చేయడం జరిగింది. వారి లక్ష్యాలకు అనుగుణంగా వన్ స్టాప్ మల్టిపుల్ కంపెనీస్ జన్ ఫ్యూచర్ విజన్స్ సంస్థ ముందుకు రావడం జరిగింది. లైఫ్ హెల్త్ మరియు మోటార్స్ బీమా సేవలను అందించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలను వేదికగా చేసుకోవడం వాహనదారులకు అమృత కలశంగా మారింది అని చెప్పవచ్చు. లైఫ్ హెల్త్ మరియు జనరల్ ఇన్సూరెన్స్ లతో పాటు ట్రావెల్, హోం,షాప్, ఇండస్ట్రియల్ గ్రూప్,పి ఏ, బైక్, కార్, ఆటో,వ్యాన్ తదితర భీమాలను ఒకే గొడుగు క్రింద అందించేందుకు ముందుకు వచ్చినట్లు నిర్వాహకులు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సువర్ణ అవకాశాన్ని సకల జనులు వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 18 వరకు డిగ్రీ అడ్మిషన్ల గడువు పొడిగింపు



**మైలవరం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026–27 విద్యాసంవత్సరానికి డిగ్రీ ఆన్లైన్ అడ్మిషన్ల రిజిస్ట్రేషన్ గడువును ఈ నెల 18వ తేదీ వం–కు పొడిగించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.సపావటు మాధవి గురువారం తెలిపారు.నేటికీ డిగ్రీ అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా, ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరై రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాల ని విజ్ఞప్తి చేశారు.

**కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు:** బి.ఎస్సి.లో బోటనీ, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, కెమిస్ట్రీ కోర్సులతో పాటు బి.కాం. (కంప్యూటర్స్), బి.బి.ఏ., బి.ఏ. (పొలిటికల్ సైన్స్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు.

**సమర్పించాల్సిన ధ్రువపత్రాలు:** 10వ తరగతి మార్కుల మెమో, ఇంటర్మీడియట్ మార్కుల మెమో, ఇంటర్మీడియట్ టి.సి, స్టడీ అండ్ కాండక్ట్ సర్టిఫికెట్, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా తెల్ల రేషన్ కార్డు, ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో, ఒక స్టాంప్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు.విద్యార్థి, తండ్రి, తల్లి ఆధార్ కార్డులు, తల్లి బ్యాంక్ ఖాతా పాస్బుక్ మొదటి పేజీ జిరాక్స్ కాపీలను కూడా సమర్పించాల్సి ఉంటుందని తెలియజేశారు.

**రిజిస్ట్రేషన్ ఫీజు:** ఎస్సీ,ఎస్టి విద్యార్థులకు రూ.200, బిసి విద్యార్థులకు రూ.300, ఓసి విద్యార్థులకు రూ.400లుగా రిజిస్ట్రేషన్ ఫీజు నిర్ణయించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.మరిన్ని వివరాల కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, లేదా హెల్ప్లైన్ నంబర్ 086592 99992కు ఫోన్ చేయవచ్చని ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు.

## ఆగస్ట్ 16 న ఇంటికో మొక్క ప్రతి పౌరుని బాధ్యత



**పెడన,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా.రాళ్ళపల్లి లక్ష్మణ స్వామి (చిన్నాపురం డాక్టర్ వితరణతో) నాలుగో విడత మొక్కల పంపిణీ కార్యక్రమం పెడన గూడూరు బంటుమిల్లి ప్రాంతంలో జరగబోతుందని ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ బాషా అన్నారు. గురువారం నాడు స్థానికి బొడ్డు నాగయ్య జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. పెడన పట్టణం లో బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు గూడూరు గాంధీ బొమ్మ సెంటర్ గమినీ పూర్ణయ్య ఖాళీ స్థలంలో ఉదయం 10 గంటలకు బంటుమిల్లి తహసీల్దార్ ఆఫీస్ ఎదురుగా ఇల్లూరి లీలా కృష్ణ స్థలంలో ఉదయం 11 గంటలకు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఇంటికి ఎవరికి ఏ మొక్క అవసరమో తెలుసుకుని ఆర్ పి లు,డ్వాక్రా సంఘాల ద్వారా ప్రతి ఇంటికి మొక్కలకు సంబంధించిన టోకెన్స్ ఇవ్వడం జరిగింది ఒకవేళ ఎవరికైనా అందని పక్షంలో మీ ఏరియా పరిధిలో ఉన్న ఆర్ పి ను కానీ సహాయ ఫౌండేషన్ వారిని కానీ సంప్రదిస్తే మీకు టోకెన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంతో మంచి కార్యక్రమం సమాజ హితులు ప్రకృతి ప్రేమికులు పట్టణ ప్రజలు నాయకులు అధికారులు ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమం లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నాగయ్య ప్రభుత్వ కాలేజ్ అధ్యాపకులు పేరిశెట్టి రవి గంగాధర్ గిరి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు

## చదువుతో పాటు క్రీడలకు లయన్స్ అండ

● విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి లయన్స్ భరోసా



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించేందుకు లయన్స్ క్లబ్ నిరంతరం సహకారం అందిస్తుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మత్తి సాంబశివరావు అన్నారు. ఆరుగొలను ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ లయన్ నాయకులు మేడికొండ బుచ్చి బాపయ్య సహకారంతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొత్తం రూ.20 వేల నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడలు, ఇతర సృజనాత్మక అంశాలపై ఆసక్తిని పెంపొందించేందుకు ఈ ప్రోత్సాహకాలు దోహదపడతాయని లయన్స్ ప్రతినిధులు తెలిపారు. పాఠశాలలో క్రీడా సామగ్రి కొనుగోలు నిమిత్తం రూ.5 వేల నగదును పీఈటీ సుబ్బారావుకు అందజేశారు. ఈ సందర్భంగా మత్తి సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన ప్రోత్సాహం, అవసరమైన వనరులు అందిస్తే వారు ఉన్నత స్థాయికి ఎదగగలరని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు అవసరమైన సహకారాన్ని లయన్స్ క్లబ్ తరపున భవిష్యత్తులోనూ అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతికి లయన్స్ క్లబ్ అందిస్తున్న సహకారాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ పంచకర్ల రమేష్ చక్రవర్తి, కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు, నందిగం స్వామి, మాకినేని శ్రీనివాసరావు, చలసాని వెంకటేశ్వరరావు తదితర లయన్స్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిఎస్సీ అవకతవకలపై ప్రశ్నిస్తే అరెస్టులా...?

● వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదునూరి మురళీకృష్ణంరాజు ● మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ ● 20 లక్షల ఉద్యోగాల హామీతో యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ● విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి ● పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని వైసీపీ శ్రేణులపై అక్రమ కేసులు ● జగన్ నాయకత్వంలో యువతకు న్యాయం జరిగే వరకు పోరాటం...



**ప్రత్తిపాడు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** డిఎస్సీ అవకతవకలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం దారుణమని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదునూరి మురళీకృష్ణంరాజు మండిపడ్డారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరంలోని తన నివాసంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కూటమి ప్రభుత్వంపై ముదునూరి తీవ్రస్థాయిలో విమ–ర్శలు చేశారు.మెగా డిఎస్సీ పేరుతో యువతను మోసం చేశారని,ఇది మెగా డిఎస్సీ కాదని.. దగా డిఎస్సీ అని మురళీకృష్ణంరాజు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం..కేవలం 16 వేల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన డిఎస్సీలోనూ భారీగా అవకతవకలకు పాల్పడిందని ఆరో పించారు. డిఎస్సీలో యువతకు అన్యాయం జరిగిందని,దీనిపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు,నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుంటే వైసీపీ శ్రేణులను రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. య–వతకు న్యాయం జరిగే వరకు వైసీపీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ప్రశ్నించే గొంతుల ను అణచివేసేందుకు పోలీసు వ్యవస్థను కూటమి ప్రభుత్వం ఉపయోగించుకుంటోందని మురళీకృష్ణంరాజు ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ వైసీపీ నాయకులు,కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తరహాలో డిఎస్సీ అవకతవకలకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని మురళీకృష్ణంరాజు డిమాండు చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు వైసీపీ పోరాటం కొనసాగుతుందని ముదునూరి మురళీకృష్ణంరాజు స్పష్టం చేశారు.

## దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తిరువూరులో తిరంగా ర్యాలీ



**తిరువూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఆర్డీవో జాతీయ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, దేశం స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ చారిత్రాత్మక సందర్భంగా ప్రతి పౌరుడు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని, వారు దేశభక్తి భావంతో పాటు క్రమశిక్షణ, నిజాయితీ వంటి విలువలను అలవర్చుకుని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెలుసుకుని వారి ఆదర్శాలను ఆచరణలో పెట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాలు చేతపట్టి దేశభక్తి నినాదాలతో వాతావరణాన్ని దేశభక్తిమయం చేశారు.ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని "భారత్ మాతా కీ జై" నినాదాలతో జాతీయ భావాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ డీ.చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్ మనోజ, డివైఓ శ్యాంసుందర్, ఎస్సైలు శాతకర్ణి, గౌరీశ్వరి పాల్గొన్నారు.

## సీతనపల్లి లో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యం..

–కొమాళ్లపూడి .నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీను



**కృత్తివెన్ను,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం సీతనపల్లి గ్రామంలోగురువారం నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం (డోర్ టు డోర్)" కార్యక్రమంలో కోమ్మాళ్లపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీను కూటమి నాయుకులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూ–ర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనువాస్ మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అలాగే పెడన నియోజకవర్గంలో రెండేళ్లలో జరిగిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ అందించారు. కూటమి కార్యకర్తలు ఉత్సాహంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు తెలియచేసారు నాయుకులు కార్యకర్తలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేసే విధంగా తోడ్పడతానాని అన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల ఆదరణతో మరింత సేవాభావంతో ముందుకు సాగుతామని తెలిపారు ఈ కార్యక్రమం లో అశోక్ చక్రవర్తి మన్నే తాతరవు కూటమీ నాయుకులు తదితరులు పాల్గొన్నారు

## రైతులందరూ నోటిఫైడ్ క్రాప్స్ కు ఇన్సూరెన్స్ చేయించుకోండి-ఏడిఎ శ్రీనివాసరావు





**జి.కొండూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రైతులందరూ నోటిఫైడ్ క్రాప్స్ కు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని మైలవరం ఏడిఎ శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని చెర్వు మాధవరం, గంగినేనిపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్.సూరిబాబు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పై గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు కు హాజరైన ఏడిఎ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులందరూ నోటిఫైడ్ క్రాప్స్ అయిన వరి,ఎర్ర మిరప, మొక్క జొన్న,పెసరకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని రైతులకు సూచించారు. వరి కి ఎకరాకు ప్రీమియం 850 రూపాయలు, ఎర్ర మిరప కు ఎకరానికి 1800 రూపాయలు, మొక్కజొన్న ఎకరాకు 370 రూపాయలు, పెసర ఎకరాకు 360 లు చొప్పున ఇన్సూరెన్స్ ఈనెల 15వ తారీ కు లోపు ఇన్సూరెన్స్ చేయించుకునేందుకు అవకాశం ఉందన్నారు.మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్.సూరిబాబు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గురించి రైతులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ టెక్నికల్ ఏవో ఆర్.వాసుదేవ్,రైతు లు, గ్రామ వ్యవసాయసహాయకులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించడమే తిరంగా ర్యాలీ ఉద్దేశం - తహశీల్దార్ అబ్దుల్ దరియా

● మైలవరంలో తిరంగా ర్యాలీ





**మైలవరం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** యువతలో దేశభక్తి, ఐక్యత,జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించడమే తిరం గా ర్యాలీ ఉద్దేశమని మైలవరం తహశీల్దార్ అబ్దుల్ దరియా అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను పురస్కరించుకుని తహశీల్దార్ అబ్దుల్ దరియా ఆధ్వర్యంలో గురువారం మైలవరం పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహిం చారు. ఈ తిరంగా ర్యాలీలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జాతీయ జెండాలను చేతబూని దేశభక్తిని చాటుతూ ర్యాలీలో పాల్గొని ప్రజల్లో జాతీయ భావాన్ని మరియు దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ అబ్దుల్ దరియా రెవెన్యూ సిబ్బంది తో కలిసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ను స్మరించుకున్నారు.

## సిపిఎంఎల్ పార్టీ ధర్నా ర్యాలీ విజయవంతం

–జిల్లా కార్యదర్శి హరినాథ్



**విస్సన్నపేట,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణికి వినతిపత్రం అందించారు. వైయస్సార్ కాలనీలలో కాలనీ నిర్మాణం చేయాలని ఇల్లు లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బుడగ జంగాలను ఎస్సీలుగా గుర్తించాలని ఎస్ సి కుల సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. కలగర పంచాయతీలోని ములగలపాటి వారి గూడెంలో ఎస్సీలకు స్మశాన భూమి మంజూరు చేయాలని, కొర్లమండ గ్రామంలో పంపిణీ చేసిన సీలింగ్ మిగులు భూమి లబ్ధిదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని, తెల్లదేవపల్లి గ్రామంలో ఎస్సీ ఎస్టీలు సాగు చేస్తున్న భూములకు రెడ్ మార్క్ తొలగించాలని జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని 600 రూపాయల వేతనం ఇవ్వాలని, మధ్యాహ్న భోజన ఏజెన్సీల పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, స్కీం వర్కర్స్ అందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 36 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డి పుల్లారావు, భరోత్ పీక్ల నాయక్,పీ గోవిందు భూతం మారయ్య,వేముల బక్కయ్య, పరికెల కళావతి, మేకల కుమారి, భవాని, జి మారేశ్వరరావు, కే సత్యనారాయణ చాట్ల బాబురావు కలపాల వెంకటేశ్వరరావు టీ జమలయ్య తదితరులు అనంతరం జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు.

## పేద విద్యార్థి కీ స్టడీ మెటీరియల్ అందజేసిన హెచ్ యం బాబురావు..



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు బాలికల ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న మైలవరపు జనార్ధన్ అనే ప్రతిభాశాలి అయిన విద్యార్థికి సీనియర్ ఉపాధ్యాయులు ముక్క సత్యనారాయణ అదనపు స్టడీ మెటీరియల్ కొని, పాఠశాల హెడ్ మాస్టర్, మిత్రులు నక్కా బాబురావు చేతుల మీదుగా ఇప్పించారు . తన తల్లిగారు ఉదయం ఇడ్లీ ప్రిపేర్ చేసి ఇంటి ఇంటికి తిరిగి అమ్మి వాడిని చదిస్తుంది . ఆ తల్లి చేసే శ్రమపై గౌరవంతో ... వాడికి సాధ్యమైన రీతిలో సహాయం చేయగలను అన్ని సత్యనారాయణ తెలిపారు..

## 19తారీకు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**తిరువూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** గురువారం సిపిఐ సుంకర వీరభద్రరావు భవన్లో అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో దేశ్కు బచావో మోడీ హటావో అనే నినాదంతో ఆగస్టు 19వ తేదీన అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసనలు జయప్రదం చేయాలని వాల్పోస్టర్లను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని సిపిఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దేశభక్తి చాటిన 'వందేమాతరం' గానం!!

- ఐక్యతను చాటిన విద్యార్థుల భారీ ప్రదర్శన
- దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం
- క్రమశిక్షణతో ముందుకు సాగాలి
- అమరుల త్యాగాలను స్మరించుకోవాలి
- ఈడీ చందన్ కుమార్ సమంత



**పెద్దపల్లి/గోదావరిఖని, ఆగస్టు 13 (వార్తాప్రభ):** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రామగుండం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో గురువారం సెయింట్ క్లేర్ పాఠశాలలో ఘనంగా సామూహిక వందేమాతరం గానం, వందేమాతరం ఆకృతి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ ఈడీ చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ ఉన్నతాధికారులు, ప్రముఖులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 1,500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్టీపీసీ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా ఈడీ శ్రీ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. యువతలో దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని మరింత బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన అన్నారు. విద్యార్థులు క్రమబద్ధంగా నిలబడి 'వందేమాతరం' అక్షరాల ఆకృతిని అద్భుతంగా రూపొందించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశభక్తి నినాదాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ కార్యక్రమం కొనసాగింది.

# సేవా తత్పరురాలు రాగం సుజాత మృతి




**శేరిలింగంపల్లి,ఆగస్టు 13 (వార్తాప్రభ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్‌పర్సన్‌గా గతంలో బాధ్యతలు నిర్వహించిన రాగం సుజాత నాగేందర్ యాదవ్ స్వర్గస్తులయ్యారు. శేరిలింగంపల్లి నల్లగండ్ల గ్రామానికి చెందిన శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సతీమణి సుజాత యాదవ్ కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యతో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో గురువారం హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ఆమె తుదిశ్వాస విడిచారు. రాగం సుజాత యాదవ్ మృతి పట్ల శేరిలింగంపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాగం సుజాత ఒక నాయకురాలు మాత్రమే కాదని బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన నాయకురాలు అన్నారు. మహిళల ఆత్మ గౌరవం కోసం పోరాడిన శక్తి అని, ప్రతి కార్యకర్తకు స్ఫూర్తినిచ్చిన నాయకురాలుగా రాగం సుజాత నిలిచారన్నారు. ఆమెతో తమకున్న అనుబంధాన్ని, జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి 11:30 వరకు "వర్టెక్స్ కింగ్ స్టన్ పార్క్" వద్దగల స్వగృహంలో సందర్శనార్థం ఉంచుతారని, ఆ తర్వాత వారి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కాంగ్రెస్ కమిటీ సమావేశం. అనుబంధ సంఘాల అధ్యక్షులు నియామకం కోసం సమావేశం.



**జవహర్ నగర్, ఆగస్టు 13: (వార్తా ప్రభ)** కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ పరిధిలోఏఐసీసీ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మాలిపేద్ది సుధీర్ రెడ్డి, మరియు టిపిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం ఆధ్వర్యంలో మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి కమిటీ మరియు అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులకు పేర్ల సేకరణ సమావేశం, మరియు బి ఎల్ ఏ లకు సన్మాన కార్యక్రమం, ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్ళేపల్లి సదానంద్, మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్,శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్ మట్లా వినయ్, ఎస్సీ సెల్,బీసీ సెల్, మైనారటి, సభ్యులు మరియు భాస్కర్, క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు, బిఎల్ఏ,లు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల ఆగస్టు 13 :(వార్తా ప్రభ):** వృద్ధుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం ధర్మపురి లో మంత్రి క్యాంపు కా ర్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ముద్రించిన వృద్ధుల రక్షణ చట్టం పుస్తకాలను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా లో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రభుత్వ కమిటీ ప్రతినిధులు జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిరాధరణకు గురవుతున్న వృద్ధుల కేసుల పరిష్కారం లో చేస్తున్న కృషి ని అభినందించారు. అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రం విషయం లో ఆందోళన వద్దని, అసోసియేషన్ విధులకు వెంటనే తగు వసతి కల్పించాలని కలెక్టర్ కు సూచించామన్నారు

# జేబీపీ పోరాటంతో డీపీఆర్ టెండర్ రద్దు

- టెండర్ రద్దుతో చేతులు దులుపుకోవడం కాదు..
- అవినీతి మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి
- ప్రజా పోరాటాలకు ఎవరైనా తలవంచాల్సిందే
- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాల్వంచ: కొత్తగూడెం కార్పొరేషన్‌లో అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న నిరంతర ప్రజా పోరాటానికి మరోసారి విజయం లభించిందని ఆపార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. జైభీమ్ రావ్ భారత్ పార్టీ పోరాటం నేపథ్యంలో డీపీఆర్ టెండర్‌ను రద్దు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పాల్వంచ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో యెర్రా కామేష్ మాట్లాడుతూ..ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా,పారదర్శకతకు తావులేకుండా వ్యవహరిస్తే ప్రజా ఉద్యమాలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై న్యాయబద్ధంగా,నిరంతరం పోరాటం చేస్తే చివరకు అధికార యంత్రాంగం కూడా ప్రజల డిమాండ్లకు తలవంచాల్సిందేనని అన్నారు. "డీపీఆర్ టెండర్ రద్దు చేయడంతో సమస్య పూర్తయినట్లు అధికారులు భావించకూడదని", టెండర్ ప్రక్రియలో అవినీతి,అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం "టెండర్ రద్దు చేసి చేతులు దులుపుకోవడం ప్రజలను మోసం చేయడమే" అని యెర్రా కామేష్ వ్యాఖ్యానించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే ఏ ప్రయత్నాన్నైనా జైభీమ్ రావ్ భారత్ పార్టీ అడ్డుకుంటుందని ఆయన హెచ్చరించారు. టెండర్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పరిశీలించాలని,నిబంధనలను ఉల్లంఘించిన అధికారుల పాత్రపై విచారణ జరిపించాలని,ఇప్పటికే డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్,తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ కు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై జేబీపీ పోరాటం ఇక్కడితో ఆగదని యెర్రా కామేష్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అవినీతి,అక్రమాలు,ప్రజా నిధుల దుర్వినియోగంపై పార్టీ నిరంతరం నిఘా ఉంచుతుందని అవినీతికి పాల్పడే అధికారులపై చర్యలు తీసుకునే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని యెర్రా కామేష్ స్పష్టం చేశారు,డీపీఆర్ టెండర్ రద్దు ప్రజా పోరాటానికి వచ్చిన ప్రాథమిక విజయమేనని,అయితే అసలు బాధ్యులపై చర్యలు తీసుకున్నప్పుడే పూర్తి న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,పాల్వంచ,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు నిట్టా నర్సింహ,శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి లబ్ధి చేకూరేలా చర్యలు
- రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి
- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరచాలి
- నెల రోజుల్లో తెలుగు, ఇంగ్లీష్, గణితంలో స్పష్టమైన పురోగతి కనిపించాలి






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండలంలోని సింగభూపాలెం, వేపలగడ్డ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం విస్తృతంగా పర్యటించి వివిధ అభివృద్ధి, సంక్షేమ, విద్యా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. సింగభూపాలెం చెరువును సందర్శించిన కలెక్టర్ నీటి నిల్వ పరిస్థితులను పరిశీలించారు. చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం 19 అడుగులు కాగా, ప్రస్తుతం 14.5 అడుగుల నీరు ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ చెరువు ద్వారా సుమారు 2,200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని, పెసర, కూరగాయల సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారుఅనంతరం పాత అంజనాపురం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న కూరగాయ పంటలు, పెసర, పత్తి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కాకరకాయ, సొరకాయ తదితర కూరగాయల సాగును పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, వాటి ప్రభావం పంటల సాగుపై పడే అవకాశం తదితర అంశాలను రైతులకు వివరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగు చేపట్టకుండా తక్కువ నీటితో సాగు చేయగల పెసర వంటి ఆరుతడి పంటలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటలను చేపట్టాలని సూచించారు. సింగభూపాలెం గ్రామంలో సుమారు 600 ఎకరాల్లో కూరగాయలు, 300 ఎకరాల్లో పెసర సాగు జరుగుతున్నట్లు అధికారులు వివరించారు. ఈ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి వనరులకు తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీటి అవసరాలను కాపాడుతూ వున్న నీటిని పొదుపు చెయ్యాలన్నారు . అనంతరం సింగభూపాలెం గ్రామంలో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులతో పాటు రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపడుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి దశలో గ్రామానికి మొత్తం 32 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 100 శాతం ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తయిందని, 11 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. నిర్మాణం పూర్తయిన లబ్ధిదారు మిరియాల అరుణ ఇంటిని పరిశీలించిన కలెక్టర్, లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కోసం జరుగుతున్న సర్వేను పరిశీలించారు. దరఖాస్తుదారులతో నేరుగా మాట్లాడి వారి యొక్క ఆర్థిక పరిస్థితి కుటుంబ పరిస్థితి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 220 దరఖాస్తులు అందగా ఇప్పటి వరకు 92 దరఖాస్తుల సర్వే పూర్తయిందని, ఇందులో 61 పూరి గుడిసెలకు సంబంధించిన సర్వే పూర్తయిందని అధికారులు వివరించారు. మొత్తం దరఖాస్తుల్లో 10 దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. మిగిలిన దరఖాస్తుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేలో పూర్తి పారదర్శకత పాటిస్తూ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని,అనంతరం సింగభూపాలెం గ్రామంలో మిషన్ భగీరథ పథకం కింద రూ.49 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సంప్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం గ్రామంలో సుమారు 60 శాతం మేర తాగునీటి సరఫరా జరుగుతోందని, ప్రతి ఇంటికి 100 శాతం సురక్షితమైన తాగునీరు అందించేందుకు సంప్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. గ్రామంలో రోజుకు సుమారు 2 లక్షల లీటర్ల తాగునీరు అవసరమవుతుందని తెలిపారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సంప్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు కూడా ముందస్తు ప్రణాళికతో తాగునీటి కనెక్షన్లు కల్పించాలని ఆదేశించారు.

అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరో తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న సదుపాయాలు, బోధన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేపలగడ్డ గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను పరిశీలించి విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్రతిరోజూ అవసరమయ్యే బియ్యం, ఇతర సరుకుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ బాబు, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, వ్యవసాయ శాఖ వివో జి నర్మదా ఇరిగేషన్ శాఖ అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాగిన తిరంగా ర్యాలీ

**4,000 మందితో మార్మోగిన వీధులు**

**ఐడీపీఎల్ ఎక్స్ రోడ్స్ నుండి మున్సిపల్ సర్కిల్ ఆఫీస్ వరకు సాగిన యాత్ర**

**విద్యార్థులు, యువతకు, నిర్వాహకులకు బీజేవైఎమ్ నాయకుల హృదయపూర్వక అభినందనలు**





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 13, (వార్తాప్రభ) :** భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎమ్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఆధ్వర్యంలో తలపెట్టిన తిరంగా ర్యాలీ అత్యంత ఘనంగా, జాతీయ భావనల నడుమ విజయవంతమైంది. ఐడీపీఎల్ ఎక్స్ రోడ్ నుండి ప్రారంభమైన ఈ భారీ ర్యాలీ కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వరకు సాగింది. ఈ ఊరేగింపులో సుమారు 4,000 మందికి పైగా విద్యార్థులు, యువకులు చేతుల్లో త్రివర్ణ పతాకాలు పట్టుకుని పెద్ద ఎత్తున పాల్గొని తమ దేశభక్తిని చాటారు. ఈ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డి. గిరి వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ర్యాలీని ఉత్సాహభరితంగా ముందుకు నడిపించారు. వారితో పాటు జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శనకు మద్దతుగా నిలిచారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, యువకులు చూపిన క్రమశిక్షణ, ఉత్సాహం ప్రశంసనీయమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క విద్యార్థికి, యువతకు, సహకరించిన విద్యాసంస్థల ప్రతినిధులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అలాగే ఎంతో శ్రమించి ఈ ర్యాలీని దిగ్విజయం చేసిన బీజేవైఎమ్ వాలంటీర్లు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టి కృషితోనే ఈ కార్యక్రమం ఇంత పెద్ద ఎత్తున విజయవంతమైందని కొనియాడారు. ఈ తిరంగా యాత్రలో ఎస్. మల్లారెడ్డి, కొల్లి మాధవి, తాదూరి శ్రీనివాస్, కాంతారావు, శేఖర్ యాదవ్, రావుల శేషగిరి, విఘ్నేష్, నల్ల జయశంకర్ గౌడ్, వేముల రమేష్, గారిగే శేఖర్, పులి బలరాం, సుబ్బారావు, నందనం దివాకర్, రాజా సదానందం, రాజేష్ చారి, ఝాన్సీ, నాగదీప్, నడికట్ల రోజా, శ్యామ్ కిరణ్ రెడ్డి, శ్రీనాథ్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## నాలుగు నెలలుగా తాగునీటి సరఫరా లేక ఇబ్బంది పడుతున్న నాగారం డివిజన్ బాలాజీ నగర్ కాలనీ వాసులు.

**పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన పట్టించుకోని అధికారులు.**



**కీసర, నాగారం, ఆగస్టు 13:(వార్తా ప్రభ)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, ఘట్‌కేసర్ సర్కిల్, నాగారం డివిజన్‌లోని బాలాజీనగర్ కాలనీలో గత నాలుగు నెలలుగా తాగునీటి సరఫరా లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాకపోవడంతో కాలనీవాసులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సామాజిక కార్యకర్త అక్కల సురేష్ కుమార్ కాలనీవాసులతో కలిసి పాల్గొని, ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి మరియుహెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి అధికారులు వెంటనే స్పందించి, పైప్‌లైన్ బ్లాకేజీని పరిష్కరించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే, "కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ప్రజాపాలన ఇదేనా?" అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. నాలుగు నెలలుగా ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నా సమస్యను పరిష్కరించని ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు. తాగునీరు ప్రజల ప్రాథమిక అవసరం. అధికారులు ఇకనైనా తక్షణ చర్యలు తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపల్లి చౌరస్తాలో విశిష్టత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా హాజరైన నాగారం మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి.**




**కీసర, నాగారం, ఆగస్టు 13:(వార్తా ప్రభ)** నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి చౌరస్తా నుంచి కీసర రోడ్‌లో విశిష్టత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి హాజరై హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి మాట్లాడుతూ, రాంపల్లి చౌరస్తా--కీసర రోడ్ పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ఈ హాస్పిటల్ ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానిక ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ కావడంతో పాటు, పరిసర ప్రాంతాల ప్రజలకు విశిష్టత హాస్పిటల్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బంది, స్థానిక నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బావమరిది జోగినిపల్లి శ్రీనివాసరావు కన్నుమూత

**పెట్ బషీరాబాద్ నివాసంలో భౌతికకాయానికి నివాళులర్పించిన కేటీఆర్**

**తీవ్ర విషాదంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు**



**పేట్ బషీరాబాద్, ఆగస్టు 13, (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బావమరిది జోగినిపల్లి శ్రీనివాసరావు గురువారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో పెట్ బషీరాబాద్ పరిసర ప్రాంతాలలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పెట్ బషీరాబాద్‌లోని శ్రీనివాసరావు నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. మేనమామ మృతితో కేటీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. శ్రీనివాసరావు భౌతికకాయాన్ని దర్శించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెట్ బషీరాబాద్‌లోని ఆయన నివాసానికి భారీ ఎత్తున తరలివచ్చారు. కేటీఆర్‌తో పాటు ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుంట సిద్దిరాములు, బచ్చు జ్ఞానేశ్వర్, పోగు సమ్మయ్య నేత తదితరులు పాల్గొని శ్రీనివాసరావు భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# సంపాదకీయం

## మేయర్ సీటు మీద జనసేన కన్ను ?

ఉత్తరాంధ్రాలో జనసేన బలపడడానికి చూస్తోంది. దాంతో ఆ పార్టీ ఉభయ గోదావరి జిల్లాల తరువాత ఎక్కువగా ఉత్తరాంధ్రకే ప్రాధాన్యత ఇస్తోంది. ఉత్తరాంధ్రాలో తూర్పు కాపులు ఎక్కువగా ఉండడం సామాజిక వర్గం పరంగా తమకు కలసి వచ్చే అంశమని జనసేన గట్టిగా నమ్ముతోంది. ఇక ఉత్తరాంధ్రలో మొత్తం 34 అసెంబ్లీ సీట్లు ఉంటే అందులో ఆరు సీట్లు ఇపుడు పొత్తులో భాగంగా జనసేన పరం అయ్యాయి. అంటే అర డజన్ ఎమ్మెల్యేలు జనసేన నుంచి ఉన్నారు అన్న మాట. అందులో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి నలుగురు ఉంటే ఉమ్మడి విజయనగరం జిల్లా నుంచి ఒకరు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నుంచి ఒకరు జనసేన ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణలో ఉత్తరాంధ్రా నుంచే ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని జనసేన చూస్తోంది. ఇపుడు స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. దాంతో ఆ ఎన్నికల్లో కూడా ఎక్కువ సీట్లు తీసుకోవడంతో పాటు ఒక మేయర్ సీటుని కూడా తమ ఖాతాలో వేసుకోవాలని జనసేన చూస్తోంది అని అంటున్నారు.ఉత్తరాంధ్రా విషయానికి వస్తే మూడు కార్పోరేషన్లు ఉన్నాయి. విశాఖ విజయనగరం శ్రీకాకుళం కార్పోరేషన్లలో శ్రీకాకుళం కి న్యాయ పరమైన చిక్కుల కారణంగా గత పుష్కర కాలంగా స్థానిక ఎన్నికలు జరగడం లేదు. దాంతో విజయనగరం విశాఖ మేయర్ పీఠాలు మాత్రమే మిగిలాయి. ఈ రెండింట్లో విశాఖ మేయర్ పీఠం టీడీపీ తీసుకుంటుంది అని అంటున్నారు. నాలుగేళ్ళ వైసీపీ పాలన తరువాత అవిశ్వాసం పెట్టి దించేది చివరి ఏడాది మేయర్ గా టీడీపీకి చెందిన శ్రీనివాసరావు పనిచేశారు. ఈసారి అయిదేళ్ళ పూర్తి కాలం పనిచేయాలని టీడీపీ చూస్తోంది. దాంతో విజయనగరం మీద జనసేన కన్ను పడింది అని అంటున్నారు.విజయనగరం కార్పోరేషన్ గా 2021లో ఏర్పాటు అయింది. మొదటి ఎన్నికల్లో మేయర్ పీఠం వైసీపీకి దక్కింది. ఈసారి కూటమి పార్టీల నుంచి వైసీపీ గట్టి పోరుని ఎదుర్కోనుంది. అదే సమయంలో మొత్తానికి మొత్తం అన్ని సీట్లూ గెలుచుకోవాలని కూటమి పట్టుదలగా ఉంది. ఈ క్రమంలో మేయర్ పీఠం మీద జనసేన నేతలు ఆశలు పెంచుకున్నారని అంటున్నారు. తమకు మేయర్ పీఠం అప్పగించాలని పొత్తులో భాగంగా కోరుతామని జనసేన నేతలు అంటున్నారు. జనసేనకు విజయనగరం పట్టణ పరిధిలో పట్టుంది. అలాగే నెల్లిమర్ల ఎమ్మెల్యే కూడా ఆ పార్టీ తరఫున ఉన్నారు.మేయర్ పీఠానికి ప్రత్యక్ష ఎన్నికలు జరుగుతాయని అంటున్నారు. అందువల్ల ముందుగా పొత్తులో ఈ మేయర్ గా తమ పార్టీ అభ్యర్ధిని ప్రకటిస్తే గెలుపు ఖాయమని జనసేన భావిస్తోంది. అయితే విజయనగరంలో టీడీపీ పాతుకుపోయిన పార్టీగా ఉంది. అన్ని వార్డులలో బూత్ లెవెల్ దాకా టీడీపీ ఉంది. సంస్థాగతంగా ఇంత బలమైన తమకు మేయర్ పీఠం దక్కకపోతే ఎలా అని తమ్ముళ్ళు అంటున్నారు. అంతే కాదు తొలిసారి వైసీపీ మేయర్ పీఠం ఎక్కింది. ఈసారి చాన్స్ టీడీపీదే అని తమ్ముళ్ళు అంటున్నారు. అయితే పొత్తులు అంటేనే సర్దుబాటు అని ఉత్తరాంధ్రాలో తమకు ఒక మేయర్ పోస్టు ఇచ్చి తీరాల్సిందే అన్నది జనసేన నేతల మాటగా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఘన వ్యర్థాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026 ప్రకారం వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరు చేసి సంబంధిత రంగుల బుట్టల్లో వేసేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాల వేర్పాటుపై ప్రజలకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఇళ్ల నుంచి సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు జిందాల్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని, వ్యర్థాల నిర్వహణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని కమిషనర్ పేర్కొన్నారు. వ్యర్థాలను కేవలం తొలగించడమే కాకుండా, వాటి నుంచి సంపద సృష్టించే విధంగా "వేస్ట్ టు వెల్త్" విధానంలో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రజలు కూడా వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించడం ద్వారా నగర పారిశుధ్య నిర్వహణలో భాగస్వాములు కావాలని కమిషనర్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ బి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్‌చార్జ్ గోపాల్ నాయక్, జిందాల్ డీజీఎం ఆనంద్ రెడ్డి, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమంపై విద్యార్థులకు అవగాహన అవసరం



**మచిలీపట్నం ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు విద్యతో పాటు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం గురించి అవగాహన కలిగి ఉండాలని లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. లక్ష్మి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం కళాశాల విద్యార్థులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. లక్ష్మి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. నేటి విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకుని దేశ భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి లంకిశెట్టి హరనాథ్ బాబు, అధ్యాపకులు సాజిదా సుల్తానా, జ్యోతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**పాల్గొన్న పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. మరియు జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఐ.ఎ.ఎస్.**





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13. :(వార్త ప్రభ ప్రతినిధి)**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో దేశభక్తి భావనను పెంపొందించడం మరియు జాతీయ సమైక్యతను చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహించిన "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిదిలోని కలెక్టర్ కార్యాలయం నుండి ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం వరకు విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు, ప్రభుత్వ అధికారులు, నగర ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , మరియు జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఐ.ఎ.ఎస్., ముఖ్య అతిధులుగా హాజరై, ప్రజలను, యువతను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరి గుండెల్లో దేశభక్తిని నింపడానికి, మన జాతీయ జెండా యొక్క గొప్పతనాన్ని పునశ్చరణ చేసుకోవడానికి 'హర్ ఘర్ తిరంగా' ఒక అద్భుతమైన వేదిక అని తెలిపారు. విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు, ప్రభుత్వ అధికారులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని చేతబూని ప్రదర్శించిన ఐక్యత నగరానికే గర్వకారణమని కొనియాడారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, ప్రజల్లో జాతీయ భావాన్ని ఉజ్వలం చేయడంలో పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ముందుంటుందని, ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ, పోలీస్ శాఖ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలలోని ముఖ్య జంక్షన్లలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో బాగంగా ర్యాలీలు మరియు మనవహారాలు మొదలైన వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

## "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గానికి రాష్ట్రంలో 3వ స్థానం, జిల్లాలో ప్రథమ స్థానం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13. :(వార్త ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం, ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని డివిజన్ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలకు బుద్ధా వెంకన్న హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ప్రజలకు తెలుగుదేశం పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు చేరువ చేయడంలో నాయకులు, కార్యకర్తలు చూపిన అంకితభావం, సమన్వయం, క్షేత్రస్థాయి కృషి వల్లే ఈ ఘనత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఇంకాబుద్ధా వెంకన్న మాట్లాడుతూ:"ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం రాష్ట్రంలో 3వ స్థానం, జిల్లాలో ప్రథమ స్థానం సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ విజయం ప్రతి డివిజన్ అధ్యక్షుడు, క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్, నాయకుడు, కార్యకర్త సమిష్టి కృషికి నిదర్శనం. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి వెళ్లి తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలి" అని అన్నారు.ఎస్ ఐ ఆర్ ఓటర్ల చేర్పులు – మార్పులు గురించి 6 గురు తో ఒక కమిటీ ని ఏర్పాటు చేసిన బుద్ధా వెంకన్న ఈ సందర్భంగా కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్ కార్యక్రమాల్లోనూ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని బుద్ధా పిలుపునిచ్చారు.

## విజయవాడ, పశ్చిమలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ..

**విద్యార్థులతో కలిసి పాల్గొన్నవిజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13. (వార్త ప్రభ ప్రతినిధి)** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా జరుగుతోంది..విజయవాడ, భవానిపురంలో గురువారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ కోలాహలంగా సాగింది. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఈ ర్యాలీని ప్రారంభించారు.. త్రివర్ణపతాకాలతో, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో విద్యార్థులు , కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే సుజనా ఉత్సాహంగా ర్యాలీ లో పాల్గొన్నారు.దేశ స్వాతంత్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి పిలుపునిచ్చారు.విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు..ఊర్మిళ నగర్ మండల బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, దుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు మెంబర్ అవ్వారు శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, మైనార్టీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ షర్మిల,మహిళా మోర్చా జిల్లా సెక్రటరి నిర్మల, డాక్టర్ దుర్గా శ్రీలక్ష్మి,పగడాల కృష్ణా, బెన్నా భక్తుల సోమేశ్వరరావు , బొల్లేపల్లి కోటేశ్వరరావు,గోళ్ళ విశ్వేశ్వరరావు, అల్లంకి శ్రీనివాస్, జయాబాలన్, కందుల సుబ్రమణ్యేశ్వరరావు , పైలా సురేష్, పచ్చి పులుసు ప్రసాద్, బీ ఎస్ కే పట్నాయక్, తిరుపతి సురేష్,నేతాజీ స్కూల్ ప్రిన్సిపల్ తిరుపతి రెడ్డి, దీపక్ రాజేష్, నేతాజీ స్కూల్ విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ

**● విద్యార్థి దశలోనే రాజకీయ అరంగేట్రం.. ● ప్రజాసేవలో ఐదు దశాబ్దాల ప్రస్థానం ● అనేక కీలక శాఖలకు మంత్రిగా సేవలు.. ● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సమర్థవంతమైన నాయకత్వం ● యువ నాయకత్వాన్ని ప్రోత్సహించిన వ్యక్తిత్వం.. ● అమరావతి రాజధాని కోసం విశేష కృషి ● కన్నా సేవలు చిరస్మరణీయం.. ● ఆయురారోగ్యాలతో మరింత ప్రజాసేవ చేయాలి ● విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13. :(వార్త ప్రభ ప్రతినిధి)**మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ నిబద్ధత కలిగిన నాయకుడని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి కొనియాడారు. విద్యార్థి దశలోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన కన్నా లక్ష్మీనారాయణ ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో అనేక కీలక బాధ్యతలు చేపట్టి ప్రజాసేవకు అంకితమయ్యారని అన్నారు. కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలతో పాటు ఆయన 50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రయాణాన్ని పురస్కరించుకుని గుంటూరులోని శ్రీ కన్వెన్షన్‌లో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి హాజరై కన్నా లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ.. యువకుడిగా ఉన్న సమయంలో పోలీసు అధికారి కావాలని కన్నా లక్ష్మీనారాయణ భావించారని, అనంతరం ప్రజాప్రతినిధిగా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ జీవితంలో అనేక కీలక శాఖలకు మంత్రిగా పనిచేసి తనదైన ముద్ర వేశారని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా నిబద్ధతతో పనిచేశారని ప్రశంసించారు. నాయకత్వ లక్షణాలు కలిగిన యువతను ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలిచిన నాయకుడిగా కన్నా లక్ష్మీనారాయణకు ప్రత్యేక గుర్తింపు ఉందని సుజనా చౌదరి అన్నారు. ప్రజా ప్రయోజనాల విషయంలో ఆయన ఎప్పుడూ నిబద్ధతతో పనిచేశారని పేర్కొన్నారు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా కొనసాగించేందుకు విశేషంగా కృషి చేసిన నాయకుల్లో కన్నా లక్ష్మీనారాయణ ఒకరని సుజనా చౌదరి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, రాజధాని అంశంలో ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు.కన్నా లక్ష్మీనారాయణకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, మరింత కాలం ప్రజాసేవ చేసే శక్తిని అందించాలని సుజనా చౌదరి ఆకాంక్షించారు. ఐదు దశాబ్దాల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణను సభలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఉడతల సాంబశివరావుకు స్టేట్ ఐకాన్ అవార్డు




**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13: (వార్త ప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ట్రక్కర్స్ ప్రాజెక్టు ఎన్జీవో మేనేజర్ వివి. సాంబశివరావు కు ప్రతిష్టాత్మకమైన స్టేట్ ఐకాన్ అవార్డు లభించింది. గ్లోబల్ ఐకాన్ ఫోరం సొసైటీ విజయవాడ వారి ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని హోటల్ హయాత్ ప్యాలెస్ లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాల చారి చేతులమీదుగా ఈ అవార్డును సాంబశివరావు అందుకున్నారు. సామాజిక సేవలో ముందుండే సాంబశివరావు గతంలో కూడా అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోవడం జరిగింది. ఆయన గతంలో రెండుసార్లు కలెక్టర్ అవార్డులు, రెండుసార్లు అడిషనల్ డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ అవార్డు, హెల్త్ మినిస్టర్ అవార్డు ,హైదరాబాద్ లయన్స్ క్లబ్ వారిచే నేషనల్ సేవా స్వర్ణ నంది అవార్డు అందుకోవడం జరిగింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా సాంబశివరావు ఆధ్వర్యంలో అనేక రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులను నిర్వహించడం జరిగింది. కాగా స్టేట్ ఐకాన్ అవార్డు లభించడం పట్ల సాంబశివరావును పలువురు ప్రముఖులు, ఆయన సన్నిహితులు, బంధుమిత్రులు అభినందించారు.

## కోగంటి సాంబశివరావు సేవలు ప్రశంసనీయం

**నివాళులర్పించిన ఆకుల శ్రీనివాస్ కుమార్**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13:(వార్త ప్రభ ప్రతినిధి)**ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రజా సేవకులు దివంగత కోగంటి సాంబశివరావు సామాజిక సేవలు ప్రశంసనీయమని ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ నివాళులర్పించారు. గురువారం కోగంటి సాంబశివరావు దశదిన కర్మ సందర్భముగా ఆయన చిత్రపటానికి పలువురు ప్రముఖులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ కోగంటి సాంబశివరావు సమాజానికి చేసిన సేవలను, నిరుపేదలకు అందించిన సహాయ సహకారాలను ప్రశంసించారు. 1995 శాసనసభ (అసెంబ్లీ) ఎన్నికలలో పోటీ చేసిన సాంబశివరావు వేలాది ఓట్లను సాధించారని చెప్పారు. తన సేవా కార్యక్రమాల ద్వారా కోగంటి సాంబశివరావు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని చెప్పారు.కోగంటి సాంబశివరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి నిష్క్రమణతో శోకసంద్రంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సంస్మరణ కార్యక్రమంలో కోగంటి సాంబశివరావు సోదరుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం , తిరుపతి సురేష్ , నరసింహ చౌదరి పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## పార్కుల నిర్వహణలో ప్రజలు భాగస్వాములు కావాలి



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఏపీఐఐసీ కాలనీలోని పార్కును సందర్శించి, అక్కడి సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పార్కుల్లో ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ప్రజలకు కేవలం ఆహ్లాదం అందించడమే కాకుండా, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని పార్కుల్లో ఓపెన్ జిమ్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పార్కుల నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కమిషనర్ సూచించారు. పార్కులను తమ సొంత ఆస్తులుగా భావించి పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉండేలా పరిరక్షించడంతో పాటు, వాటి అభివృద్ధి, నిర్వహణకు తమ సమయాన్ని కేటాయించాలని కోరారు. ప్రజల సహకారంతో పార్కులను మరింత ఆహ్లాదకరంగా, ఆరోగ్యకరమైన వాతావరణానికి కేంద్రాలుగా తీర్చిదిద్దవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

## బురద -దోమల తో ఇబ్బంది పడుతున్న ప్రజలు



**జగ్గయ్యపేట ఆగష్టు 13 (వార్తప్రభ)** పట్టణం లోని ఫెమస్ బేకరీ పక్కనుండి సీతారామపురం రోడ్డు లోకి వెళ్లే మూల మలుపు లో చిన్నపాటి వర్షానికే నీళ్లు నిలబడి బురద గా ఉంటుందని. దీనికి తోడు గేదెలు పేడ తో రాకపోకలకు ఇబ్బందిగా ఉండటమే కాకుండా. విపరీతమైన దుర్వాసన, దోమలు పెరిగి ఇబ్బందులకు గురవుతున్నామని. మున్సిపల్ సిబ్బంది స్పందించి నీటి నిల్వ లేకుండా చేసి, దోమల నియంత్రణ కోసం ఫాగింగ్, బ్లీచింగ్ చల్లాలని స్థానికులు కోరుతున్నారు.

# నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి- జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు.

**కృష్ణా జిల్లా పోలీస్ -- హాఫ్ ఇయర్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్.**



**మచిలీపట్నం ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా వ్యాప్తంగా 2026 జనవరి నుంచి జూలై వరకు నమోదైన నేరాలు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల కేసులు, రౌడీ--సస్పెక్ట్ షీటర్ల బైండ్ఓవర్ తదితర అంశాలపై జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు జిల్లా పోలీస్ అధికారులతో హాఫ్ ఇయర్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఎస్పీ నేరాల సంఖ్యను తగ్గించడంతో పాటు, నేరాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల స్వభావాన్ని విశ్లేషించి, నేరాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి పటిష్టమైన ప్రివెంటివ్ పోలీసింగ్ చేపట్టాలని సూచించారు. పెండింగ్ దర్యాప్తు కేసులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి. దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి చార్జిషీట్లు/ఫైనల్ రిపోర్టులు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. జిల్లాలో లాంగ్ పెండింగ్ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు 30 శాతం తగ్గినప్పటికీ, మిగిలిన కేసులపై మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.తీవ్ర నేరాల దర్యాప్తులో ఎలాంటి లోపాలకు తావివ్వకూడదని, నేర స్థల పరిశీలన, ఆధారాల సేకరణ, సాంకేతిక ఆధారాల వినియోగం, నిందితుల గుర్తింపు తదితర అంశాల్లో శాస్త్రీయ దర్యాప్తు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గ్రేవ్ కేసుల డిటెక్షన్ శాతం 2025లో 92.54 శాతం ఉండగా, 2026 జనవరి--జూలైలో 94.74 శాతానికి పెరిగిందని, ఈ పనితీరును మరింత మెరుగుపరచాలని తెలిపారు.రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. వారి కదలికలను పర్యవేక్షిస్తూ, నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో రౌడీ షీటర్ల బైండ్ఓవర్ 80.6 శాతం ఉండగా, సస్పెక్ట్ షీటర్ల బైండ్ఓవర్ 66.2 శాతంగా ఉన్నందున సస్పెక్ట్ షీటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మహిళలు, బాలికలపై నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మహిళా పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు ఇతర సంబంధిత వ్యవస్థలతో సమన్వయం చేసుకుంటూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలని తెలిపారు.మిస్సింగ్ కేసుల్లో ప్రతి కేసును సీరియస్‌గా తీసుకుని తక్షణమే ట్రేస్ చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2026 జనవరి--జూలైలో మిస్సింగ్ కేసుల మొత్తం ట్రేసింగ్ శాతం 90.37గా నమోదైందని, 48 గంటల్లో ట్రేసింగ్‌పై కూడా మరింత దృష్టి పెట్టాలని సూచించారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ సూచించారు. చీణూరా కేసుల్లో నిందితులపై చట్టపరమైన చర్యలతో పాటు డ్రగ్స్ సరఫరా చేసే మూలాలను గుర్తించి నెట్‌వర్క్‌ను ఛేదించాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 2026 జనవరి--జూలైలో చీణూరా కేసులు 24 నమోదయ్యాయి.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఎస్పీ గారు ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. 2026లో కొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలు పెరిగిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌పై నిరంతర తనిఖీలు నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రజలతో నిరంతరం మమేకమై సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహించాలని, ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని తెలిపారు.చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు, సామాన్య ప్రజలకు పోలీస్ సేవలు మరింత అందుబాటులో ఉండేలా పనిచేయాలని, నేరాల నియంత్రణ, కేసుల సత్వర దర్యాప్తు, నిందితులకు శిక్ష పడేలా సమర్థవంతమైన దర్యాప్తు, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి అధికారి, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.జిల్లాలో నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ , ఇదే స్ఫూర్తితో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## "వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పి.ఎల్.పి. యాదవ్"




**మార్కాపురం, ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మార్కాపురం జిల్లా: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) బీసీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పి .ఎల్.పి. యాదవ్ నియమితులైన సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, అభిమానులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండయ్య హాస్పిటల్ లిప్రొఫెసర్ డా. శ్రీకాంత్ యాదవ్ పి.ఎల్.పి. యాదవ్‌ను అభినందించారు.ఈ సందర్భంగా ్డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, పి.ఎల్.పి. యాదవ్‌కు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని అన్నారు. బీసీ సామాజిక వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన సమర్థవంతంగా పనిచేస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతంతో పాటు బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వం, పార్టీ దృష్టికి తీసుకెళ్లడంలో పి.ఎల్.పి. యాదవ్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## బార్బర్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి



**సంగం ఆగస్టు 13 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం నాయీబ్రాహ్మణ బార్బర్ షాపులకు 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందిస్తున్నప్పటికీ బుచ్చి సంగం మండలాల్లోని పలు షాపులకు ఈ సౌకర్యం అందడం లేదని నాయీబ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ మేరకు విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఎన్నిసార్లు విద్యుత్ శాఖ కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదని, ఇప్పటికే చాలా రోజులుగా బార్బర్ షాపుల నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం ఇచ్చిన జీవోను చూపించినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు సొంత భవనాలు లేకపోయినా అద్దె షాపుల్లోనే జీవనం సాగిస్తున్నామని తెలిపారు. నెలవారీ విద్యుత్ బిల్లులు చెల్లించడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని తమకు కూడా వర్తింపజేసి విద్యుత్ బిల్లుల భారం నుంచి ఉపశమనం కల్పించాలని కోరారు. నాయీబ్రాహ్మణ బార్బర్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## రెడ్డిగూడెంలో ఘనంగా తిరంగా ర్యాలీ





**రెడ్డిగూడెం ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**:దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రెడ్డిగూడెం లో తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖధికారి కె శంకరరావు జాతీయ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి మైలవరం సిడిపివో కె . పుష్పలత మాట్లాడుతూ, దేశం స్వాతంత్ర్యం సాధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ చారిత్రాత్మక సందర్భంగా ప్రతి పౌరుడు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. ధర్మాశీల ముఖ్యంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని, వారు దేశభక్తి భావంతో పాటు క్రమశిక్షణ, నిజాయితీ వంటి విలువలను అలవర్చుకుని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు కు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెలుసుకుని వారి ఆదర్శాలను ఆచరణలో పెట్టాలని విద్యార్థులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ మాజీదాబేగం పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలోరిసార్స్ పర్సన్స్ వి స్ శంకర్ కుమార్, వెంకయ్య, అనిల్ కుమార్,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాలు చేతపట్టి దేశభక్తి నినాదాలతో వాతావరణాన్ని దేశభక్తిమయం చేశారు.ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని "భారత్ మాతా కీ జై" నినాదాలతో జాతీయ భావాన్ని చాటారు.

## కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ మాజీ మంత్రి వెలంపల్లి

**డి.ఎస్.సి. అక్రమాలపై సి.బి.ఐ. విచారణకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామాకు డిమాండ్..**



**.పెనుగంచిప్రోలు ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పెనుగంచిప్రోలులోని వైఎస్సార్సీపీ కార్యాలయాన్ని సందర్శించారు. జగయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఆయనకు శాలువా తో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఇటీవల జరిగిన డిఎస్సీ నియామకాల్లో భారీ ఎత్తున అక్రమాలు మరియు అవకతవకలు జరిగాయని వెలంపల్లి తీవ్రంగా ఆరోపించారు. ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా నియామకాల విషయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తోడల్లుడు భరత్, కోనా రవికుమార్ ఇచ్చిన తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు ఇచ్చుకున్నారని విమర్శించారు. అర్హులైన అభ్యర్థులను పక్కనబెట్టి, సర్టిఫికెట్లు మార్చి ఉద్యోగాలు రాలేదని తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ అక్రమాలన్నింటిపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని, ఈ వైఫల్యాలకు మరియు లోపాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఇప్పటికే టౌన్ హాల్ మీటింగ్స్, రిలే నిరాహార దీక్షలు, ర్యాలీలు చెప్పటినట్లు తెలిపారు.యువగళం పాదయాత్ర సందర్భంగా యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని, ఇప్పటివరకు ఏ ఒక్క నిరుద్యోగికి భృతి ఇవ్వలేదని దుయ్యబట్టారు. అలాగే, విద్యార్థుల భవిష్యత్తు కోసం స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన 'ఫీజు రీయింబర్స్మెంట్' పథకానికి బకాయిలు పెట్టి, విద్యార్థులకు ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి పాలనలో పారదర్శకంగా ఉద్యోగాలు ఇచ్చామని, ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం కూడా దాన్ని తప్పుపట్టలేకపోయిందని గుర్తుచేశారు.అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే దేశంలో మరియు రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ఏకైక ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమేనని విమర్శించారు. చంద్రబాబు నాయుడు గారు "దేశంలోనే అత్యంత సీనియర్ నాయకుడిని" అని చెప్పుకుంటారు కానీ, ఆయన సొంతంగా ప్రవేశపెట్టిన ఒక్క పథకం కూడా చెప్పుకోవడానికి లేదని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ , వైఎస్సార్ , మరియు అతి తక్కువ సమయంలో జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన అమ్మఒడి, రైతు భరోసా, గ్రామ/వార్డు సచివాలయాలు, చేయూత వంటి పథకాలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. ఈ ప్రభుత్వం స్వతహాగా ఏమీ చేయలేక, కేవలం వైఎస్ జగన్ ప్రారంభించిన పనులకు తిరిగి రిబ్బన్ కటింగ్లు చేసుకుంటూ కాలక్షేపం చేస్తోందన్నారు.ఎన్నికల ముందు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు 60 ఏళు దాటిన వారికి కూడా కొత్త పెన్షన్లు ప్రారంభించడం లేదని మండిపడ్డారు. భర్త చనిపోయిన మహిళలకు కూడా పెన్షన్లు ఇవ్వని దారుణ పరిస్థితి ఉందన్నారు. గతంలో వైఎస్ జగన్ గారు పెన్షన్ వయస్సును 65 నుంచి 60 ఏళ్లకు తగ్గించి, పెన్షన్ మొత్తాన్ని పెంచారని గుర్తుచేశారు. ఇప్పుడు పథకాలు అమలు కాక, అభివృద్ధి శూన్యమై, విజయవాడ ధర్నా చౌక్ సాక్షిగా కేవలం 6 నెలల్లోనే ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపే పరిస్థితి వచ్చిందన్నారు.దేవాలయాల అభివృద్ధిపై మాట్లాడుతూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విజయవాడ అమ్మవారి దేవాలయానికి ?70 కోట్లు జీవో ఇచ్చి అభివృద్ధి చేశామని, దేవదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పెనుగంచిప్రోలు అమ్మవారి దేవాలయానికి ?14 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. కాణిపాకం, గండి ఆంజనేయస్వామి ఆలయం మొదలుకొని రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి చేశారని గర్వంగా చెప్పారు. అయితే, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల కూటమి ప్రభుత్వం హిందూ దేవుళ్లను, దేవాలయాలను కేవలం ఓట్ల కోసం మాత్రమే వాడుకుంటోందని.. చెప్పులు వేసుకుని పూజలు చేయడం, గుళ్లను కూల్చేయడం, విగ్రహాలను కార్పొరేషన్ వ్యాన్లలో పంపించడం లాంటి పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు "సంపద సృష్టిస్తాం, శ్రీలంక అయిపోతుంది" అని ప్రచారం చేసిన చంద్రబాబు ప్రభుత్వం, జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్లలో చేసిన అప్పులను రెండేళ్లలోనే చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనబెట్టి, 'రెడ్ బుక్ రాజ్యాంగం'తో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ఈ కూటమి ప్రభుత్వానికి పరిపాలించే నైతిక అర్హత లేదని, ప్రజలు త్వరలోనే ఈ దిక్కుమాలిన పరిపాలనకు చెంపపెట్టులాంటి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కాపూడి గాంధీ, జడ్పిటిసి వూట్ల నాగమణి – నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట సిసిఎల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామల్, నియోజకవర్గ వాణిజ్య , ఎస్సీ సెల్ విభాగల అధ్యక్షులు దేరంగుల శీను గంగిపోగు రమేష్ గ్రామ యువజన విభాగ అధ్యక్షులు మల్లెబోయిన సైదులు, చేని మహేష్, వేముల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జ్ఞాన జ్యోతి కార్యక్రమం.



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మూడు రోజులుగా, పెనుగంచిప్రోలులోని బాలురోన్నత పాఠశాలలో జరుగుతున్న జ్ఞానజ్యోతి కార్యక్రమం గురువారంతో ముగిసినది.ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నందిగామ డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఉప్పులూరి.గుర్నాదం మాట్లాడుతూ చిన్నారులకు అమ్మ తర్వాత అమ్మ అంగనవాడి కార్యకర్తలేనని, చిన్నారుల శారీరక,మేధో వికాసాల పెంపు బాధ్యత అంగన్వాడీ కార్యకర్తదేనని,అంగన్వాడీ కార్యకర్త, చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమానికి జిల్లా రిసోర్స్ పర్సన్స్ గా పాము నాగేశ్వరావు, మర్రి.ప్రభాకర్, ఆరేపల్లి ప్రకాష్ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సరళ, వెన్యూ ఇంచార్జ్ కె.జలజ, అంగన్వాడీ సూపర్ వైజర్స్ వెంకటకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సంగంలో విద్యుత్ అదాలత్

**వినియోగదారుల సమస్యలపై విచారణ**



**సంగం ఆగస్టు 13 (వార్తాప్రభ ప్రతినిధి)** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో సంగం విద్యుత్ శాఖ కార్యాలయంలో ప్రత్యేక 'విద్యుత్ అదాలత్' నిర్వహించారు.కోవూరు డివిజన్ పరిధిలోని వినియోగదారుల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరించారు.ఏఈ మన్మథరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అదాలత్ చైర్మన్ రిటైర్డ్ జడ్జి వి. శ్రీనివాస అంజనేయమూర్తి ఫైనాన్స్ కమిటీ సభ్యుడు జి. మధుకుమార్ టెక్నికల్ సభ్యుడు ఎ. శ్రీనివాస్‌బాబు హాజరయ్యారు.కోవూరు డివిజన్ పరిధిలోని పలువురు విద్యుత్ వినియోగదారులు అదాలత్‌కు హాజరై తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సభ్యులకు నేరుగా అందజేశారు.వినియోగదారుల నుంచి స్వీకరించిన అర్జీలను పరిశీలించిన అదాలత్ సభ్యులు సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు విద్యుత్ అదాలత్‌లో 396 కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు.గత ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 638 కేసులు నమోదై పరిష్కరించినట్లు వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాలపై అదాలత్ చైర్మన్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగానైనా ప్రమాదవశాత్తు సంబంధిత వ్యక్తి పొరపాటు కారణంగానైనా విద్యుత్ ప్రమాదంలో మరణం సంభవిస్తే నిబంధనల ప్రకారం విద్యుత్ శాఖ నుంచి ప్రమాద బీమా అందుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కోవూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ చౌదరి విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణితం-సైన్స్ ఉమ్మడి టెట్ విధానాన్ని హేతుబద్ధీకరించాలి

**గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రానికి వేర్వేరు టెట్ ప్రశ్నపత్రాలు ఇవ్వాలి**

**నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్**

**విజయవాడ: ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ టెట్ పేపర్--II(ఏ)లో ప్రస్తుతం అమలులో ఉన్న గణితం--సైన్స్ ఉమ్మడి పరీక్ష విధానాన్ని హేతుబద్ధీకరించి, గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం ఉపాధ్యాయ అభ్యర్థులకు వారి వారి సబ్జెక్టుల ఆధారంగా వేర్వేరు సంబంధిత సబ్జెక్టు టెట్ ప్రశ్నపత్రాలు లేదా ఎంపికలు కల్పించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు ఎన్‌టీఏ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు ప్రాతినిధ్యం సమర్పించారు.రాష్ట్ర పాఠశాల విద్యా వ్యవస్థలో గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం మూడు వేర్వేరు బోధనా ప్రత్యేక విభాగాలు అని ఎన్‌టీఏ పేర్కొంది. వీటికి వేర్వేరు విద్యార్హతలు, బోధనా పద్ధతులు, సబ్జెక్టు నైపుణ్యాలు ఉండటమే కాకుండా, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల నియామకాలు కూడా విడివిడిగా జరుగుతున్నాయని తెలిపింది. అయినప్పటికీ టెట్ పేపర్--II(ఏ)లో ఈ మూడు విభాగాల అభ్యర్థులను ఒకే గణితం--సైన్స్ విభాగంలో పరీక్షించే విధానాన్ని పునఃపరిశీలించాలని కోరింది.60 మార్కులు సొంత సబ్జెక్టుకు ఇస్తుంటే - గణితం, సైన్స్ అభ్యర్థులకు ఉమ్మడి పరీక్ష ఎందుకు?ప్రస్తుత విధానంలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సాంఘిక శాస్త్రం అభ్యర్థులకు 48 మార్కుల సంబంధిత సబ్జెక్టు విషయ పరిజ్ఞానం + 12 మార్కుల బోధనా పద్ధతులు, మొత్తం 60 మార్కులు వారి సంబంధిత సబ్జెక్టుకు కేటాయిస్తున్నారని ఎన్‌టీఏ తెలిపింది.అయితే గణితం--సైన్స్ విభాగంలో గణితం విషయ పరిజ్ఞానానికి 24 మార్కులు, గణితం బోధనా పద్ధతులకు 6 మార్కులు, భౌతిక శాస్త్రానికి 12 మార్కులు, జీవశాస్త్రానికి 12 మార్కులు, సైన్స్ బోధనా పద్ధతులకు 6 మార్కులు చొప్పున మొత్తం 60 మార్కులను మూడు ప్రత్యేక సబ్జెక్టుల మధ్య విభజిస్తున్నారని పేర్కొంది.దీంతో గణితం అభ్యర్థి సైన్స్ ప్రశ్నలకు, భౌతిక శాస్త్రం అభ్యర్థి గణితం మరియు జీవశాస్త్ర ప్రశ్నలకు, జీవశాస్త్రం అభ్యర్థి గణితం మరియు భౌతిక శాస్త్ర ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపింది.

**టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ- సబ్జెక్టేతర మార్కులతో మెరిట్ ప్రభావితం కాకూడదు**

వర్తించే ఉపాధ్యాయ నియామక నిబంధనల ప్రకారం టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉండటం వల్ల ఈ అంశానికి మరింత ప్రాధాన్యం ఉందని ఎన్‌టీఏ పేర్కొంది. అభ్యర్థి నియామకం పొందబోయే ప్రత్యేక సబ్జెక్టుకు ప్రత్యక్ష సంబంధం లేని ఇతర సబ్జెక్టుల్లో సాధించిన మార్కులు అతని లేదా ఆమె నియామక ప్రతిభా క్రమాన్ని ప్రభావితం చేయడం సముచితం కాదని తెలిపింది.

**"టెట్ ప్రమాణాలు తగ్గించమని కాదు - సబ్జెక్టుకు న్యాయం చేయమంటున్నాం"**

టెట్ అర్హత ప్రమాణాలను తగ్గించాలని గానీ, విద్యా ప్రమాణాల్లో సడలింపు ఇవ్వాలని గానీ తాము కోరడం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది.ఉపాధ్యాయుడు ఏ సబ్జెక్టును బోధించేందుకు విద్యార్హత పొందాడో, ఏ సబ్జెక్టు పోస్టుకు నియమించబడతాడో, ప్రధానంగా అదే సబ్జెక్టులో అతని లేదా ఆమె విషయ పరిజ్ఞానం, బోధనా సామర్థ్యాన్ని పరీక్షించడం మరింత శాస్త్రీయమైన, సముచితమైన విధానం అవుతుందని పేర్కొంది.

**వేర్వేరు సంబంధిత సబ్జెక్టు టెట్ విధానం తీసుకురావాలి**

ఏపీ టెట్ పేపర్--II(ఏ)లో గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రానికి వేర్వేరు సంబంధిత సబ్జెక్టు ప్రశ్నపత్రాలు లేదా ఎంపికలు కల్పించాలని ఎన్‌టీఏ కోరింది.జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సీటీఈ) నిబంధనలకు అనుగుణంగా భాషలు, బాలల వికాసం--బోధనా శాస్త్రం, సమాచార--సాంకేతిక పరిజ్ఞానం వంటి ఉమ్మడి అంశాలను యథావిధిగా కొనసాగించాలని సూచించింది.అవసరమైతే రాష్ట్ర విద్యా పరిశోధన--శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) సబ్జెక్టు నిపుణులు, ఉపాధ్యాయ విద్యా నిపుణులు, గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్ర ఉపాధ్యాయ ప్రతినిధులతో నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, సబ్జెక్టుల వారీ టెట్ విధానంపై అధ్యయనం చేయించాలని ప్రభుత్వాన్ని కోరింది.అవసరమైన చోట జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి లేదా సంబంధిత అధికారుల అనుమతి, స్పష్టత తీసుకొని రాబోయే ఏపీ టెట్ పరీక్షల నుంచే హేతుబద్ధమైన, సబ్జెక్టు ఆధారిత పరీక్ష విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది."విద్యార్హతలు వేరు, నియామక పోస్టులు వేరు, బోధించే సబ్జెక్టులు వేరు అయినప్పుడు టెట్‌లో కూడా సంబంధిత సబ్జెక్టు మూల్యాంకనం ఆ ప్రత్యేకతను ప్రతిబింబించాలి. ఇది ప్రమాణాల సడలింపు కోసం చేస్తున్న డిమాండ్ కాదు; మరింత ప్రాసంగికమైన, సమానమైన, సబ్జెక్టు ఆధారిత మూల్యాంకనం కోసం చేస్తున్న విజ్ఞప్తి" అని ఎన్‌టీఏ పేర్కొంది

## నేడు సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



**జగ్గయ్యపేట ఆగస్టు 13 (వార్తా ప్రభ)** ఈ రోజు శ్రావణ శుక్రవారం మరియు గోదాదేవి తిరు నక్షత్రం పురస్కరించుకొని పట్టణంలోని విజయవాడ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ సంతాన వేణు గోపాల స్వామి దేవస్థానంలో గోదాదేవికి పంచామృతాలతో అభిషేకం, అర్చన మరియు విష్ణు సహస్రనామ పారాయణం జరుగును అని ఆలయ అర్చకులు శ్రీరంగం శ్రీనివాస చార్యులు తెలియజేశారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి మరియు గోదాదేవి కృపకు పాత్రులు కావాలని అయన కోరారు.

# నత్తనడకన ఎల్బీనగర్ రోడ్డు పనులు!!

● కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రజలకు తిప్పలు ● సైడ్ గుంతలతో.. వాహనదారుల అవస్థలు ● స్కూల్ పిల్లలకు తప్పని ఇబ్బందులు ● బస్సులు, ఆటోలు, వ్యాన్ల రాకపోకలకు ఆటంకం ● సింగరేణి ట్రైనీలకు తప్పని కష్టాలు ● నిర్లక్ష్య కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్ చేయాలంటూ డిమాండ్





**పెద్దపల్లి/గోదావరిఖని, ఆగస్టు 13 (వార్తాప్రభ):** రామగుండం నగర పాలక సంస్థ 41వ డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్--జవహర్‌నగర్ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి పనులు ప్రారంభించి చాలాకాలం గడుస్తున్నా నిర్మాణం పూర్తికాకపోవడంతో రాకపోకలు అస్తవ్యస్తంగా మారాయి. రోడ్డు పొడవునా పక్కకు తవ్విన గుంతలు, మట్టి కుప్పలు, అసమతల మార్గాలతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇంటి నుంచి బయటకు వాహనం తీయాలన్నా, అత్యవసర పనులపై వెళ్లాలన్నా ప్రజలు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా స్కూల్ బస్సులు, వ్యాన్లు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బడి పిల్లలు సైకిళ్లపై పాఠశాలలకు వెళ్లే సమయంలో ఏ గుంతలో పడతామోనని బిక్కుబిక్కుమంటూ ప్రయాణిస్తున్న దృశ్యాలు నిత్యకృత్యంగా మారాయి. వర్షం కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలవడంతో రహదారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో రోడ్డు దుస్థితి కారణంగా ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతున్నదని చెబుతున్నారు. సైడ్ ఇండికేషన్ కూడా పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే మార్గంలో సింగరేణి టిటిసి, ఎంవిటిసికి వచ్చే ట్రైనీలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ వందలాది మంది రాకపోకలు సాగించే ఈ రహదారి నిర్మాణంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనులను వేగవంతం చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్డు నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి పనులు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సదరు కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు సింగరేణి అధికారులను డిమాండ్ చేస్తున్నారు. కాంట్రాక్టర్‌కు సంబంధించిన బిల్లుల మంజూరును నిలిపివేయాలని కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన సదరు కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు, విద్యార్థుల భద్రతకు ముప్పు కలగకుండా తక్షణమే రహదారిని సురక్షితంగా మార్చాలని కోరుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు పనులను వేగంగా పూర్తి చేస్తే స్థానిక ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తొలగే అవకాశం ఉంది. లేదంటే మరింత ఆలస్యం జరిగితే ప్రజల ఆగ్రహం తీవ్రరూపం దాల్చే పరిస్థితి ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## అంగన్వాడీ కేంద్రం అనేది అమ్మ ఒడి వంటిది- డి.ఓ. ఈ. ఓ. యు.




**పెనుగంచిప్రోలు – ఆగస్టు 3( వార్త ప్రభ )** ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ సత్యవతి ఆదేశాల మేరకు గురువారం జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు మూడు మండలాల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు మూడవరోజు జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ కె.వి.ఆర్ జడ్పీ.బాలుర హై స్కూల్ నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సరళ మాట్లాడుతూ 0౦6 ఇయర్స్ పిల్లల్లో కలిగే,ఐదు ముఖ్యమైన అభివృద్ధు లు, శారీరక అభివృద్ధి మేదో అభివృద్ధి,భాషాభివృద్ధి, సామాజిక భావోద్వేగ అభివృద్ధి, సౌందర్య ఆత్మక అభివృద్ధలకు, సంబంధించిన విద్యా బోధన కు సంబంధించిన కృత్యాలను అంగన్వాడీ కేంద్రంలో పిల్లలతో అభినయం చేపించాలని వివరించారు. అదేవిధంగా నందిగామ డి.ఓ. ఈ ఓ.యూ. గురునాథం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం అనేది అమ్మఒడి వంటిది బిడ్డ భవిష్యత్తుకు పునాది ఫౌండేషనల్ స్టేజ్ ఇలాంటి అవకాశం పిల్లలకు రావడం ఎంతో గొప్ప వరం చిన్న పిల్లల భవిష్యత్తు అంగన్వాడీ కార్యకర్తలు చేతిలోనే మొదలవుతుంది,కాబట్టి చిన్న బిడ్డలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం అంగన్వాడి కేంద్రం లోనే ఉందని కార్యకర్తలకు వివరించారు. అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుల త్యాగానికి చిహ్నమైన జాతీయ జెండా యొక్క గొప్పదనాన్ని చాటుతూ, మూడు రంగుల జాతీయ జెండాను చేతపట్టి సినిమా హాల్ సెంటర్ నందు ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి వో ఈవో, గురునాథం కె.వి.ఆర్ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం జలజ ఐసిడిఎస్ ఏ సి డి పి ఓ సరళ ఆర్పీలు పి నాగేశ్వరరావు మర్రి ప్రభాకర్ ఆరేపల్లి ప్రకాష్ సూపర్వైజర్స్ రజనీ జ్వాలా ,వెంకట కుమారి మూడు మండలాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు...

## బాలికల ఉన్నత పాఠశాలలో హర్ ఘర్ తిరంగ





మార్కాపురం,ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి) "హర్ ఘర్ తిరంగ" కార్యక్రమంలో భాగంగా మార్కాపురం జిల్లా, జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల మార్కాపురం నుండి గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి సామ సుబ్బారావు గారు రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ ఏ. సుబ్బారెడ్డి, ఎంఈఓ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, పాఠశాల వ్యాయామోపాధ్యాయిని జాహ్నవి ప్రియ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు 1000 మంది విద్యార్థులతో కలిసి తిరంగా ర్యాలీని నిర్వహించడమైనది. సదరు కార్యక్రమం నందు అందరూ ఉత్సాహంగా పాల్గొని జాతీయ ఐకమత్యం చాటుతూ దేశభక్తి భావనతో భారత మాతాకీ జై, వందేమాతరం వంటి నినాదాలు చేయుచు ర్యాలీని కొనసాగించారు.

## ఎమ్మెల్యే రామన్న చేస్తున్న అభివృద్ధితో ప్రజలకు మేలు...



**గుడ్లవల్లేరు:ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధితో ప్రజలకు మేలు చేకూరుతుందని రాష్ట తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి, క్లస్టర్ కన్వీనర్ కొడాలి రామరాజు అన్నారు. ఎమ్మెల్యే రాము ఆదేశాలతో క్లస్టర్ నెంబర్ 10లోని వేమవరం గ్రామంలో బూత్ నెంబర్ 221, 222లలో రెండేళ్ల నమ్మకం/అభివృద్ధి -- సంక్షేమాన్ని డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రచారం చేపట్టారు. కొండలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్, 221 బూత్ కన్వీనర్ కాగిత శ్రీనివాసరావు, 222 బూత్ కన్వీనర్ వంకా గౌరీ శంకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లా అంకాలు, మండల యువత కార్యదర్శి మన్యం బుజ్జి, మనం వీర నాగేంద్రం, మన్నెం నరసింహారావు, అబ్దుల్ అమీన్, మన్నెం రాంబాబు, నారగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఎఈగా ఫణి వెంకట్...



**గుడ్లవల్లేరు:ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల ప్రజా పరిషత్ గుడ్లవల్లేరులో సహాయ కార్యనిర్వహణ ఇంజినీర్‌గా పూజిత్ ఫణి వెంకట్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్‌లో సహాయ ఇంజినీర్‌గా విధులు నిర్వహించిన శ్రీ జె.నాగేశ్వరరావు ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు పూజిత్ ఫణి వెంకట్ గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ సహాయ కార్యనిర్వహణ ఇంజినీర్ పదవికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆయన గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎండి ఇమ్రాన్, సిబ్బంది ఫణి వెంకట్ ను అభినందించారు. మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన ఇంజినీరింగ్ పనులను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సహకారం అందించాలని ఆయన కోరారు.

# నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**సామాజిక సేవలో భాగంగా సామాన్య ప్రజలకు ఉచిత వైద్య సేవలు - గోగులపాటి కృష్ణమోహన్**



**సూరారం, ఆగస్టు 13, (వార్తాప్రభ) :** మేడ్చల్ జిల్లా, సుభాష్ నగర్ డివిజన్, సూరారం కాలనీలోని లూయిస్ బ్రెయిలీ భవన్‌లో నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ జన్మదినం సందర్భంగా సీఎమ్మార్ హాస్పిటల్, కండ్లకోయ వారి సౌజన్యంతో నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, నా ఫౌండేషన్ మరియు నా టీవీ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ..."సాహిత్యస్య వికాసాయ, రక్షణాయ చ సంస్కృతేః సామాజిక హితార్థాయ, నా సంస్థా వర్తతే చిరం" అనే ధ్యేయంతో సాహిత్య వికాసం, సామాజిక శ్రేయస్సు, సాంస్కృతిక పరిరక్షణ లక్ష్యాలుగా నా ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సామాజిక సేవ, సాహిత్య వికాసం, సాంస్కృతిక పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా నా ఫౌండేషన్ తన వంతు కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. సామాన్య ప్రజలకు సైతం నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో, కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కృష్ణమోహన్ తెలిపారు. శిబిరంలో సుమారు 100 మంది వరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యుల సూచనల మేరకు 25 మందికి రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు, వైద్య సేవలు పొందిన వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసబుల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య, సీఎమ్మార్ హాస్పిటల్ పీఆర్వో దుర్గాప్రసాద్, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారు రమేష్ సర్వేపల్లి, సంఘం సభ్యులు గద్దం రాంబాబు, శ్రీధరాచార్యులు, నరేందర్ రెడ్డి, యాదయ్య, రాము, శేఖర్ గౌడ్, సీఎమ్మార్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ ప్రవల్లిక, కోఆర్డినేటర్ రాజ్ నారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాస కుటుంబ సన్మాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఎస్ఎస్వీ ఇన్ఫ్రా అండ్ డెవలపర్స్







**విజయవాడ: ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎస్ఎస్వీ ఇన్ఫ్రా డ డెవలపర్స్ ఆధ్వర్యంలో విజయవాడలోని నోవోటెల్ హోటల్‌లో "శ్రావణ మాస కుటుంబ సన్మాన మహోత్సవం" కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ ఉయ్యూరులోని "బొమ్మరిల్లు – ఫేజ్ 2" వెంచర్‌ను కూడా ప్రారంభించారు.సంస్థ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న ఏజెంట్ల సేవలను గుర్తిస్తూ ఈ ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సంస్థతో కలిసి అత్యుత్తమ వ్యాపారాన్ని అందించిన 50 మంది అగ్రశ్రేణి ఏజెంట్లను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో సంస్థ చైర్మన్ గురుప్రసాద్ లి ఘనంగా సన్మానించారు. వారికి జ్ఞాపికలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా చైర్మన్ గురుప్రసాద్ మాట్లాడుతూ, "సంస్థ ఈ స్థాయికి చేరుకోవడానికి ఏజెంట్ల కృషి, అంకితభావం ఎంతో కీలకం. కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందిస్తూ, సంస్థతో కలిసి నడుస్తున్న ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి సంస్థ అభివృద్ధికి మరింత చేయూతనివ్వాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏజెంట్లు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కుటుంబాల సమక్షంలో సన్మానం జరగడం వల్ల ఏజెంట్లలో మరింత ఉత్సాహం, ప్రోత్సాహం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ లి"శ్రావణ మాస కుటుంబ సన్మాన మహోత్సవం" కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో జిల్లా స్థాయి భూసార పరీక్షా భవన నిర్మాణానికి చర్యలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13:(వార్త ప్రభ ప్రతినిది)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని భవాని పురం లో నూతనంగా నిర్మించనున్న జిల్లా స్థాయిభూసార పరీక్ష ప్రయోగశాల భవనాన్ని నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న ,అసిస్టెంట్ ఇంజనీర్ శివరామకృష్ణ, కాంట్రాక్టర్ మండవ భార్గవ్ తదితరులు తాడిగడపలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలిసి, మట్టి సార పరీక్షా ప్రయోగశాల భవన నిర్మాణానికి సంబంధించిన అంచనా వ్యయం, నిర్మాణ అనుమతులు తదితర వివరాలను ఆయనకు వివరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని రైతులకు మట్టి సార పరీక్షలు నిర్వహించి, భూమిలోని పోషక విలువలను నిర్ధారించేందుకు ఉపయోగపడే ఈ ప్రయోగశాల భవనాన్ని సుమారు రూ.1.00 కోటి అంచనా వ్యయంతో, 4,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్నట్లు ఎమ్మెల్యేకు తెలిపారు.ఈ ప్రయోగశాల అందుబాటులోకి వస్తే ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని రైతులకు మట్టి సార పరీక్షలు, భూసార విశ్లేషణ మరియు పంటలకు అవసరమైన పోషకాలపై శాస్త్రీయ సూచనలు అందించేందుకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ, భూసార పరీక్ష భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, సాంకేతిక నిబంధనలకు అనుగుణంగా పనులను చేపట్టి, నిర్మాణాన్ని వేగవంతంగా మరియు పటిష్టంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## బృందావన్ కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి.

**జనరల్ మేనేజర్ మాధవికి వినతి**
**రోడ్లపై పారుతున్న మురుగునీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్కూల్ పిల్లలు, కాలనీవాసులు**
**పెద్ద డ్రైనేజీ పైప్‌లైన్ వేయాలని విజ్ఞప్తి చేసిన ఫౌండర్ పోగు సమ్మయ్య నేత కుంట సిద్దిరాములు**



**జీడిమెట్ల, ఆగస్టు 13 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బృందావన్ కాలనీలో గత కొంతకాలంగా నెలకొన్న తీవ్ర డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ మహానగర మంచి నీటి సరఫరా, మురుగునీటి పారుదల మండలి (హెచ్ఎమ్‌డబ్ల్యూడబ్ల్యూఎస్) జనరల్ మేనేజర్ మాధవికి వినతిపత్రం అందజేశారు. బృందావన్ కాలనీ ఫౌండర్ పోగు సమ్మయ్య నేత ఆధ్వర్యంలో నాయకులు అధికారులను కలసి కాలనీలోని మురుగునీటి సమస్యలను జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పోగు సమ్మయ్య నేత మాట్లాడుతూ.. కాలనీ ఆవిర్భావ సమయంలో వేసిన డ్రైనేజీ పైప్‌లైన్ పరిమాణం చాలా చిన్నదిగా ఉండటం వల్ల ప్రస్తుత జనాభాకు తగినట్లుగా మురుగునీరు వెళ్లే మార్గం లేక నిత్యం పొంగిపొర్లుతోందని తెలిపారు. మురుగునీరు రోడ్లపై పారుతుండటంతో కాలనీవాసులు నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉదయాన్నే స్కూల్‌కు వెళ్లే చిన్న పిల్లల బూట్లు (షూలు) డ్రైనేజీ నీటిలో తడిసిపోతున్నాయని, దీనివల్ల దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలంటే తక్షణమే కాలనీలో చిన్న పైప్‌లైన్ స్థానంలో పెద్ద పరిమాణం కలిగిన డ్రైనేజీ పైప్‌లైన్‌ను నూతనంగా ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై జనరల్ మేనేజర్ స్పందిస్తూ క్షేత్రస్థాయి పరిశీలన జరిపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం సమర్పించిన కార్యక్రమంలో కుంట సిద్దిరాములు పాల్గొని కాలనీ సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడారు.

## తిరంగా ర్యాలీ ప్రదర్శించిన జూనియర్ కళాశాల విద్యార్థులు



**చేజర్ల ఆగష్టు 13 వార్తాప్రభ)** 80 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిరంజీవి చౌదరి ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ర్యాలీని గురువారం నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీని ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ భక్తిని జాతీయ భావాన్ని సోదర భావాన్ని విద్యార్థి దశనుంటే అలవర్చుకోవాలని కోరారు. అనంతరం కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులందరూ జాతీయ జెండాను పట్టుకొని ఉత్సాహంతో నినాదాలు ఇస్తూ కళాశాల నుంచి ర్యాలీని ప్రారంభించి పురవీధుల్లో తిరుగుతూ స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను పుర ప్రజలకు తెలియజేస్తూ తహసిల్దారు మరియు మండల పరిషత్ కార్యాలయం పోలీస్ స్టేషన్ మీదుగా ర్యాలీని నిర్వహించడం జరిగింది.

## ఇంటింటికీ త్రివర్ణ పతాకాలు పంపిణీ



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13 (వార్తా ప్రభ ప్రతినిధి):** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు కొండపల్లి పట్టణంలోని 8వ వార్డులో గురువారం ఇంటింటికీ త్రివర్ణ పతాకాలు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, ప్రధాన కార్యదర్శులు దాము భవాని, సేనాపతి నాగమణి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రేగళ్ల రఘునాథరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూనాల యుగంధర్, నరసింహారావు, పార్ధసారథి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాతయ్య పసిడి పలుకులు



చేయడం ప్రయత్నము
మన కనీస ధర్మము
ఆపైన ఫలితాలు
భగవంతుని నిర్ణయము
చేస్తున్న పనిలోన
నిబద్ధత ఉండాలి
ఈ చిన్న మదిలోన
ప్రేమ విరులు విరియాలి
నిరంతర సాధనతో
దృఢ సంకల్పంతో
ఏదైనా సాధ్యము
విజయాలు ఖచ్చితము
ప్రశాంత చిత్తంతో
దిగి వచ్చును నాకము
చిరునవ్వుల మోముతో
చేకూరును అందము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## మద్యం తాగి వాహనములు నడిపిన ముగ్గురు వ్యక్తులకు జరిమానా విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు

**మచిలీపట్నం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** మద్యం తాగి వాహనములు నడుపుతున్న ముగ్గురు వ్యక్తులకు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు ఒక్కక్కరికీ పదివేల రూపాయలు చొప్పున న్యాయ మూర్తి భూపతిన శ్రీనివాసు జరిమానా విధించారు. ముగ్గురిలో ఉక వ్యక్తి రాష్ డ్రైవింగ్ చేయగా అతనికి అదనంగా మరో 500 రూపాయలు జరిమానా విధించారు.ఆర్ పేట పోలీస్ స్టేషన్ మచిలీపట్నం పోలీసులు ఇనగుదురు స్టేషన్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వీరు పట్టుబడ్డారు. వీరిని బుధవారం నాడు కోర్ట్ లో హాజరు పరచగా న్యాయమూర్తి శ్రీనివాసు ఈ జరిమానా విధించారు.

## శ్రీ అమ్మవారికి శ్రావణమాస పట్టిని సమర్పించి నేడు రథంపై ఘనంగా తిరువీధోత్సవం



**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** స్థానిక పాటిమీద –జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు ది.14.08.26 శుక్రవారం శ్రీ ఆండాళ్ అమ్మవారి త్రి నక్షత్రం సందర్భంగా శ్రావణమాస పట్టిని శ్రీ అమ్మవారికి సమర్పించి రథంపై ఘనంగా తిరువీధోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ లు తెలిపారు. గురువారం ఉదయం వారు మీడియాతో మాట్లాడుతూ తొలుత శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి రైల్వే స్టేషన్ వద్ద గల శ్రీ చలసాని ఇందిరా రమణారావు స్వగృహం వద్ద నుండి మేళతాళముతో గోవింద నామస్మరణతో గొప్ప ఊరేగింపుగా మహిళా భక్తులచే శ్రావణ మాస పట్టి (అమ్మవారికి సారే) తీసుకుని శ్రీ స్వామివారి దేవస్థానానికి విచ్చేసి తదనంతరం శ్రీ ఆండాళ్ అమ్మవారికి వేదమంత్రాల ద్వారా పంచామృత అభిషేక కార్యక్రమం నిర్వహించి సదరు శ్రావణమాస పట్టిని శ్రీ అమ్మవారికి సమర్పించి రథంపై తిరువీధోత్సవం నిర్వహించి తదనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు కార్యక్రమములు అష్టోత్తర శతనామార్చ పూజా నిర్వహించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులు ప్రజలు అందరు విధిగా పాల్గొనవలసినదిగా కోరారు. తెలియజేసియున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు చందు శ్రీనివాసరావు, పి రాజేశ్వరరావు, జోగి సాంబశివరావు, ఆలయ అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు పాల్గొన్నారు.

## దేశభక్తిని సాటి చెప్పుదాం

**-మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు**



**విస్సన్నపేట,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు, డిప్యూటీ ఎంపీడీవోలు రామమోహన్, శివ ప్రసాద్, ఈవో హరికృష్ణ కుమార్ తదితరులు నిర్వహించిన ర్యాలీలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు పాల్గొన్నారు. భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ప్రజలలో దేశభక్తిని పెంపొందించుకునే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు చెప్పారు. ఆగస్టు 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రతి ఒక్కరు తమ గృహాలపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు . అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయం వద్ద కూడా ఆగస్టు 15వ తేదీన జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సచివాలయ ఉద్యోగులు రెవెన్యూ మండల ప్రజా పరిషత్ మరియు సచివాలయం ఉద్యోగులు మెగా ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు

**అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు తప్పని ఇబ్బందులు.**



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామంలోని రామాలయం సెంటర్లో, మసీదు ఎదు రుగా మరియు రామాలయం ఆలయానికి ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రమాదకరంగా తయారైంది. రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంతలో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహన దారులకు గుంత లోతు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటోలు మరియు పాదచా రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో నిత్యం ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో పరిస్థితి మరింత ఆందోళన కరంగా మారింది. రోడ్డు పరిస్థితిపై పలుమార్లు సమస్యను తెలియజే సినా సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించే ముందు సంబంధిత అధికారులు స్పందించి, గుంతను పూడ్చి రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు..

## గత సమీక్ష సమస్యలు 90% సమస్యలు పరిష్కారం

● అధికారుల పనితీరును అభినందించిన ఎమ్మెల్యే..

● గుడివాడలో విద్యుత్ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్ష సమావేశం..



**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా అనేక చర్యలు విజయవంతంగా తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. విద్యుత్ వ్యవస్థలో కూటమి ప్రభుత్వంలో వచ్చిన మార్పులను ప్రజలందరూ గుర్తించాలని కోరారు. గుడివాడ నియోజకవర్గంలో జరుగుతున్న విద్యుత్ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే రాము అధికారులతో సమీక్ష నిర్వహించారు. గురువారం ఉదయం ప్రజా వేదిక కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే.. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలతో పాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ప్రజా దర్బార్‌తో పాటు నియోజకవర్గంలో తన పర్యటనల సందర్భంగా ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే రాము.. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గత సమావేశంలో సూచించిన సమస్యల్లో 90 శాతానికి పైగా పరిష్కారం కావడంపై ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారంలో అధికారులు చేస్తున్న కృషిని అభినందించారు. రాష్ట్ర సగటుతో పోలిస్తే గుడివాడ విద్యుత్ ఫీడ్‌బ్యాక్ ఒక శాతం మెరుగ్గా ఉందని అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం, కొత్త విద్యుత్ ఫీడర్ల ఏర్పాటుపై విద్యుత్ శాఖ సీఎండీ పుల్లారెడ్డితో ఎమ్మెల్యే రాము ఫోన్‌లో మాట్లాడారు. ఇప్పటికే విద్యుత్ సమస్యలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లామని.. మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎండీకి తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో గుడివాడ నియోజకవర్గంలో రూ.14 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టామని ఎమ్మెల్యే రాము తెలిపారు. మరో రూ.11 కోట్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని... మరో రూ.1.52 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. సమీక్ష సమావేశంలో ఎలక్ట్రికల్ డీ.ఈ జి.బి శ్రీనివాసరావు, టౌన్ ఎలక్ట్రికల్ ఏ.డి బాపిరాజు, గుడ్లవల్లే ఏ.డి కిరణ్, ఎలక్ట్రికల్ ఏ.ఈ.లు ఉష, బ్రహ్మానందరావు, కుమార్, సూర్య ప్రకాష్, శ్యామల, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మిన్నంటిన హర్ ఘర్ తిరంగా సంబరాలు

● పట్టణంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ.. జాతీయ జెండాలతో విద్యార్థుల ప్రదర్శన.. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు..



**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :**భారతీయ జనతా పార్టీ (భాజపా) పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ పట్టణంలో పట్టణ భారతీయ జనతా పార్టీ ఒకటవ మరియు రెండవ పట్టణాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భాజపా నాయకులు, విద్యార్థిని విద్యార్థులతో కలిసి నగరంలో ర్యాలీ నిర్వహించి అనంతరం కొత్త మున్సిపల్ కార్యాలయంలో గల గాంధీ గారి విగ్రహానికి పుష్పాంజలి.. తరువాత కాకర్ల వీధిలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆక్వా బోర్డు డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రజల్లో దేశభక్తి భవాని పెంచేందుకు ఆగస్టు 10వ తారీఖు నుంచి 15 తారీకు వరకు ప్రతి ఇంటిపై ప్రతి వ్యక్తి స్వాతంత్ర జెండాను ఆవిష్కరించాలని తద్వారా భావితరాలకు స్వతంత్ర పోరాటంలో వీరమారణం పొందిన సమరయోధులు సాధించిన విజయాలను అందించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సొంటి అయ్యప్ప, ఎస్ ఐ ఆర్ ఇన్చార్జి ఎర్రపోతు అర్జున్, ఒకటో పట్టణ అధ్యక్షులు కోనేటి .వెంకటేష్, రెండవ పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, లింగం చిట్టిబాబు, జిల్లా కార్యదర్శి పిల్లి మురళీకృష్ణ, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వలపర్ల వెంకటేశ్వరరావు, యువమోర్చా జిల్లా కార్యదర్శి జి ఫణి కుమార్, పట్టణ యువమోర్చా అధ్యక్షులు సాయి, మహిళా మోర్చా అధ్యక్షురాలు బోనం గోపిక,మహిళా మోర్చా జిల్లా నాయకురాలు శలంకాయల లీలకుమారి, మాకాని జనార్ధన్, కొత్త కిరణ్, దేవరపల్లి చిన్న, గానుగుల రాజా, కనకదుర్గ, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు అంకమరాజు, చందు ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి తిరుపాల్ గుప్తా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ తిరంగారాన్ని విజయవంతం చేశారు.

## వికెఆర్ & విఎన్‌బి ఇంజినీరింగ్ కళాశాల ఆఫీసర్ డా. ధనుంజయరావుకు పీహెచ్‌డీ పట్టా..



**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** వికెఆర్ & విఎన్‌బి ఇంజినీరింగ్ కళాశాల, గుడివాడలో ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డా. ధనుంజయరావు నూనెకు డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్.డి) పట్టా లభించింది. విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగంలో Dynamics of Startups Ecosystem -A Study with Reference to Andhra Pradesh State" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనా ప్రబంధానికి ఈ డాక్టరేట్ లభించింది. ఈ పరిశోధనకు ప్రొఫెసర్ జి. తులసీరావు మార్గదర్శకత్వం వహించారు. పరిశోధనా ప్రబంధంపై 23 జూలై 2026న వైవా–వోస్ నిర్వహించగా, అనంతరం విశ్వవిద్యాలయం 11 ఆగస్టు 2026న జారీ చేసిన అధికారిక నోటిఫికేషన్లో డా. ధనుంజయరావు పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించినట్లు ప్రకటించింది. డా. ధనుంజయరావు విద్యార్థుల శిక్షణ, ప్లేస్‌మెంట్ మరియు కెరీర్ అభివృద్ధి కార్యక్రమాల్లో కీలకంగా పనిచేస్తున్నారని కళాశాల యాజమాన్యం పేర్కొంది. విద్యా, పరిశోధనా రంగాల్లో ఆయన సాధించిన ఈ విజయాన్ని కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ వి. కోదండ రామయ్య, డైరెక్టర్ బి. కళ్యాణ్ కుమార్, ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి. ప్రసాదరావు, ఇంజినీరింగ్ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ట్రైనర్లు, సిబ్బంది మరియు విద్యార్థులు డా. ధనుంజయరావును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. డా. ధనుంజయరావు భవిష్యత్తులో విద్యా, పరిశోధన, శిక్షణ మరియు ప్లేస్మె మెంట్ రంగాల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

## గుడివాడ లో ప్రారంభమైన గణపతి నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లు..

● ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము.. ● సెప్టెంబర్ 14 నుంచి 22 వరకు గణపతి నవరాత్రి మహోత్సవాలు..



**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ప్రజలందరిపై విఘ్నాలు తొలగించే శ్రీ విగ్నేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. పట్టణంలోని ప్రసిద్ధ మెయిన్‌రోడ్డులో కొలువై ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 14వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రికలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగ ండ్ల రాము గురువారం ఉదయం రాజేంద్రనగర్‌లోని తన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు ఎమ్మెల్యే వెనిగండ్ల రామును కలిసి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న నవరాత్రి మహో త్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పా ట్లు చేపట్టాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఉత్సవాలను సంప్రదా యబద్ధంగా, భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించేందుకు దేవస్థాన కమిటీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు లోయ వాసు, పంచమర్తి శ్రీనివాస్, వికుర్తి పోతురాజు, ముళ్ళపూడి రమణమూర్తి, వీరమాచనేని శైలజ, దేవస్థాన సిబ్బంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మరణంలోను వెలుగు చూపడమే అవయవదానం - జిల్లా ఎస్పీ బిందు మాధవ్





**కాకినాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :**మ–రణంలోను మరొకరికి వెలుగు చూపడమే అవయవదానమని జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవయవ దాన దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, నర్సింగ్ విద్యార్థుల సహకారంతో అవగాహన ర్యాలీని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎస్పీ కార్యాలయం నుండి భానుగుడి కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ అవయవ దానం సమయంలో పోలీసు శాఖ గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి సహాయపడుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్న మెడికవర్ హాస్పిటల్ యాజమాన్య ప్రతినిధులను అభినందించారు. మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె అనిత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 13న ప్రపంచ అవయవ దాన దినోత్సవం జరుపుకుంటారని, అవ–యవ దానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, అవయవ లోపంతో బాధపడుతున్న రోగులకు కొత్త జీవితాన్ని ఇవ్వడం, అవయవ దాతలుగా నమోదు చేసుకోవడానికి ప్రజలను ప్రోత్సహించడం ఈ రోజు యొక్క లక్ష్యం అని అన్నారు. ప్రమాదాల్లో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి లేదా మరణించిన వారి అవయవాల ద్వారా 8 మందికి కొత్త జీవితాన్ని ఇవ్వవచ్చని గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు , క్లోమం, కణజాలాలు, కంటి కార్నియా, చర్మం, ఎముకలు, గుండె కవాటాలు దానం చేయదగిన అవయవాలని అన్నారు.18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ప్రతిజ్ఞ చేయవచ్చని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 'జీవన్ దాన్' వంటి కార్యక్రమాల ద్వారా అవయవ మార్పిడి ప్రక్రియను క్రమబద్ధీకరి స్తున్నారని మరణంలోనూ మరొకరికి వెలుగు చూపడమే అవయవ దానం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అవయవ దానంపై ఉన్న అపోహలను తొలగించి, అవయవ దానానికి ముందుకొచ్చేలా ప్రతి ఒక్కరిలో చైతన్యం నింపాలని కోరారు. మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ నందికోళ్ల అంజిబాబు మాట్లాడుతూ అవయవ దానం పట్ల అవగాహన కల్పించేందుకు ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టామని, ఇందుకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ట్రాఫిక్–2సీఐ రామారావు తన సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రణ చేసి సహకరించారు. ఈ కార్యక్రమంలో యూరాలజిస్ట్ డాక్టర్ కళ్యాణ్ బాబు, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రాజా అమరేంద్ర, ఎనస్తీషియా డాక్టర్ కిషోర్ బాబు, క్రిటికల్ కేర్ డాక్టర్ అరవింద్,వీలయన్స్ క్లబ్ స్వయంకృషివైస్ ప్రెసిడెంట్ వినితా రెడ్డి, కోశాధికారి సురేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఎలైట్ ఎమ్.సత్యనారాయణ, లయన్స్ క్లబ్ శ్రీకారం 2వ వైస్ ప్రెసిడెంట్ మెట్టా రాధా సరస్వతి,రీజనల్ చైర్పర్సన్ కె ఉమాదేవి, నందూరి విజయ్, హాస్పిటల్ సిబ్బంది, ఆదిత్య నర్సింగ్, ఆదిత్య మహిళా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ-2026 పై అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.

● ఈఆర్వోలు, ఏఈఆర్వోలు నోటీసులు జారీ,పంపిణీ, విచారణలపై వేగవంతం చేసి ప్రత్యేక దృష్టి సారించాలి కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** భారత్ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ–2026లో ఓటర్ జాబితాల సవరణ, నోటీసుల జారీ, పంపిణీ, అభ్యంతరాలు, క్లెయిమ్స్, పెండింగ్ దరఖాస్తులు వంటి అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం 5వ బ్లాక్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అనిల్ చంద్ర పునేఠా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాలో జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ– 2026 వేగవంతం చేసే ప్రక్రియపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణను ఇప్పటికే ప్రచురించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా 57,902 నోటీసులను జారీ చేశామని, వాటిలో 25 శాతం నోటీసుల భౌతిక పంపిణీ పూర్తయిందని ఆయన వివరించారు. ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో 237 విచారణలు నిర్వహించామని, అయితే 633 గడువు తేదీలు (Dates lapsed) ముగిశాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియ దృష్టిలో ఉంచుకుని, 40 మంది అదనపు ఏఈఆర్ఓ (AERO) లతో తేదీల వారీగా షెడ్యూల్‌ను సిద్ధం చేశామన్నారు. ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ లో గడువు ముగిసిన మరియు పెండింగ్‌లో ఉన్న విచారణలను వేగవంతం చేయడానికి, వీడియో కాన్ఫరెన్స్ (డిజిటల్ కాల్స్) విధానాన్ని వినియోగించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం బుక్ చేసిన కేసులు చాలా తక్కువ సంఖ్యలోనే ఉన్నాయని, రాబోయే రెండు మూడు రోజుల్లో ఈ పెండింగ్ విచారణలన్నీ ఆన్‌లైన్/డిజిటల్ విధానం ద్వారా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా 18 నుండి 19 సంవత్సరాల వయసు గల యువతను ఓటర్లుగా నమోదు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈఆర్ఓ (ERO), ఏఈఆర్ఓ (AERO)లు, మరియు ఇతర ఎన్నికల అధికారులతో ఓటర్ల జాబితా సవరణ, నోటీసుల బట్వాడా, మరియు విచారణల (ఎన్యుమరేషన్) పురోగతిపై అమలాపురం, రామచంద్రపురం, గన్నవరం, ముమ్మిడివరం, కొత్తపేట తదితర నియోజకవర్గాల అధికారులతో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. యువ ఓటర్ల నమోదు జూలై 1 నాటికి 18–20 ఏళ్లు నిండిన యువతలో చాలామంది ఇంకా ఓటర్లుగా నమోదు కాలేదని, ఉన్నత చదువుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లడం వల్ల వారు నమోదుకు దూరమై ఉండవచ్చు. కాబట్టి, యువత ఎక్కువగా ఉండే ప్రాంతాలు, కళాశాలల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలి. సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించి, ఫారమ్–6 ద్వారా వారిని ఓటర్లుగా నమోదు చేయాలి. నోటీసుల జారీ పంపిణీ విచారణ వంటి విషయాలపై ఓటర్ జాబితా ప్రక్రియపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో మిగిలిన 30,000 పైచిలుకు నోటీసుల బట్వాడాను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. లాప్స్ (Lapse) అవుతున్న విచారణ తేదీలపై అధికారులను అప్రమత్తం చేశారు. ఓటర్లు విచారణకు భౌతికంగా హాజరుకాలేని పక్షంలో, వీడియో కాన్ఫరెన్స్ లేదా డిజిటల్ వీడియో కాల్స్ ద్వారా విచారణను పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను ముగించాలి. ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లాగిన్ల ద్వారా దరఖాస్తులను పరిష్కరించేటప్పుడు, కేవలం నవిచారణ ఫారమ్ లేదా సాధారణ ఫోటోలు అప్‌లోడ్ చేస్తే సరిపోదు. కచ్చితంగా బ్యాంక్ పాస్ బుక్, పాస్‌పోర్ట్ లేదా సంబంధిత ధృవీకరణ పత్రాలను పారదర్శకంగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. ఎన్నికల ప్రక్రియ అనేది పూర్తిగా సమయంతో కూడుకున్నది (Time-bound). దీనిలో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం సహించేది లేదని, ప్రతి విచారణకు సంబంధించిన ఫైల్‌ను సక్రమంగా నిర్వహించాలని అధికారులను హెచ్చరించారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా, అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి, జిల్లా రెవెన్యూ అధికారి వి సుబ్బారావు జిల్లా పరిపాలన అధికారిణి కె. నాగలక్ష్మి, రామచంద్రపురం,ముమ్మిడివరం,అమలాపురం, రాజోలు, గన్నవరం, కొత్తపేట ఈఆర్వోలు ఎ.సరళావతి, జి.మమ్మీ పి.విజయభాస్కర్, డి.రాంబాబు కె.సురేష్ కుమార్, జి వి సత్యనారాయణ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల విద్యాప్రమాణాలు మెరుగుపరచడంలో అంగన్వాడీలదీ కీలకపాత్ర.. సిడిపిఒ సముద్రవేణి



**పెడన,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రెండేళ్ల నుంచి ఆరేళ్ల లోపు పిల్లల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రాథమికంగా విద్యాప్రమాణాలు మెరుగుపరచడంలో అంగన్వాడీలది కీలకపాత్ర అని బంటుమిల్లి–పెడన సిడిపిఒ సముద్రవేణి పేర్కొన్నారు.గురువారం పెడన బంగ్లా స్కూల్ లో అంగన్వాడీ టీచర్లకు జ్ఞానజ్యోతి తొలివిడత 3 రోజుల శిక్షణా ముగింపు కార్యక్రమం జరిగింది. మలివిడత ఈనెల 22,24,25 తేదీల్లో శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయని ఆమె తెలిపారు.పిల్లల సంసిద్ధతా నైపుణ్యాలు అంగన్వాడీలలో ప్రణాళిక మరియు నిర్వహణ పై మైండ్ మ్యాపింగ్ కాన్సెప్ట్ పై గురువారం శిక్షణ ఇచ్చారు.అలాగే ఇంగ్లిష్ విద్యాబోధన కూడా చిన్నారులకు అలవాటు చేయాలని బంగ్లా స్కూల్ హెచ్. ఎం. భాగ్యలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షకులు సత్యనారాయణ శివరామకృష్ణ,ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పవల్లి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# గ్లో బై కీర్తిలాల్స్ కి కలర్డ్ జెమ్‌స్టోన్ రింగ్ ఆఫ్ ది ఇయర్' అవార్డు







**విజయవాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ప్రముఖ వజ్రాభరణాల సంస్థ గ్లో బై కీర్తిలాల్స్ కి కలర్డ్ జెమ్‌స్టోన్ రింగ్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించింది. ఈ మేరకు జరిగిన రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2026లో అవార్డుల ప్రదానోత్సవంలో గ్లో బై కీర్తిలాల్స్ బృందం ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ప్రముఖుల చేతుల మీదుగా అందుకుంది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కీర్తిలాల్స్ సీఓఓ అన్సుల్ చతుర్వేది మాట్లాడుతూ 'గెలుచుకున్న గ్లో బై కీర్తిలాల్స్ సమకాలీన ఆభరణాల రూపకల్పనలో వినూత్నత, రంగురంగుల రత్నాల సృజనాత్మక వినియోగానికి గుర్తింపుగా, రిటైల్ జ్యువెల్లర్ ఇండియా అవార్డ్స్ 2026లో గ్లో బై కీర్తిలాల్స్ ప్రతిష్టాత్మక 'కలర్డ్ జెమ్‌స్టోన్ రింగ్ ఆఫ్ ది ఇయర్'తో సత్కరించబడిందన్నారు. వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే, బహుముఖ వినియోగానికి అనువైన, నేటి తరం అభిరుచులకు అనుగుణమైన ఆభరణాలను రూపొందించే ందుకు శక్తివంతమైన రంగుల రత్నాలు, సహజ వజ్రాలు, ఆధునిక డిజైన్ సౌందర్యాన్ని సమన్వయం చేసే గ్లో బై కీర్తిలాల్స్ ప్రత్యేక నైపుణ్యానికి ఈ అవార్డు గుర్తింపుగా నిలిచిందన్నారు. ఈ పురస్కారం వినూత్న రూపకల్పనలో గ్లో బై కీర్తిలాల్స్ ప్రతిష్ఠను మరింత పెంచడమే కాకుండా, అసాధారణమైన హస్తకళతో వ్యక్తిత్వాన్ని మేళవించిన సమకాలీన ఆభరణాలను రూపొందించాలనే బ్రాండ్ నిబద్ధతను మరింత బలోపేతం చేసిందని చెప్పారు. ఈ గుర్తింపు గ్లో బై కీర్తిలాల్స్ బ్రాండ్ ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలవడమే కాకుండా, అత్యుత్తమ హస్తకళ, సృజనాత్మక రూపకల్పన, ఆవిష్కరణలను సమన్వయం చేస్తూ నాణ్యమైన వజ్రాల ఆభరణాలను రూపొందించాలనే దాని నిబద్ధతను మరింత బలోపేతం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కీర్తిలాల్స్ ఏజీఎం మోనిష్, ఇతర ప్రతినిధులు సుబ్రమణి, జీఐఏ ఇండియా ఎండీ అమిత్ ప్రతిహారి, సీఈఓ ప్రీతేష్ పాటిల్, వీపీ కేథరిన్ రమీజ్, జ్యూరీ మెంబర్ పరిజాద్ కోలహ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో దేశభక్తి జాతీయ సమైక్యత స్ఫూర్తిని నింపే లక్ష్యంతోనే తిరంగా ర్యాలీ - ఎంపీడీవో బి.శ్రీనివాసరావు

● జి.కొండూరులో గ్రామంలో తిరంగా ర్యాలీ





**జి.కొండూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ప్రజల్లో దేశభక్తి,జాతీయ సమైక్యత స్ఫూర్తిని నింపే లక్ష్యంతో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమై న జి.కొండూరు గ్రామంలో ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం తిరంగ ర్యాలీ నిర్వహించారు.ముందుగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు, ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది, డ్వాక్రా సంఘాల మహిళలు,పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మానవహారంలో పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఎంపీడివో శ్రీనివాసరావు మాట్లాడు తూ భారత రాజ్యాంగం స్ఫూర్తిని స్మరించుకుంటూ మంచి పౌరులుగా దేశం పట్ల మన బాధ్యత లను గుర్తుచేసుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఉత్సాహంగా సాగిన ర్యాలీలో కేవలం ఉద్యోగులే కాకుండా, స్థానిక ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ,మండల విద్యాశాఖ అధికారి-2 ఎం.వీరాస్వామి, ఏపిఎం శ్రీనివాసరావు,వీబి జి రామ్ జి ఏపివో భాస్కర్, సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు,స్వయం సహాయక సంఘాల మహిళలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బంటుమిల్లి లో ఘనంగా తిరంగా ర్యాలీ



**కృత్తివెన్ను,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మరియు కృత్తివెన్ను మండల బీజేపీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో గురువారం బంటుమిల్లి లోని వివిధ కాలేజీ విద్యార్థులతో తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల రామాంజనేయులు పాల్గొన్నారు యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కట్టా దుర్గా స్వామి నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగినది ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి అని పిలుపు ఇచ్చారు నాయకులు మాట్లాడుతూ దేశ భక్తులు గా ఉండాలి అని దేశం ముందు తర్వాత మనం అనే భావం అందరిలో కలగాలి అని తెలిపారు, దేశభక్తి అంటే కేవలం జెండా పట్టుకుని ర్యాలీలో పాల్గొనడం మాత్రమే కాదు. మన దేశాన్ని ప్రేమించడం అంటే మన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం. పాఠశాలలో బాగా చదవడం, తల్లిదండ్రులను గౌరవించడం, గురువులను గౌరవించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజా ఆస్తులను కాపాడడం, ఇతరులను గౌరవించడం --- ఇవన్నీ దేశభక్తే అని మరియు మన దేశం ఎన్నో భాషలు, ఎన్నో ప్రాంతాలు, ఎన్నో సంస్కృతులు కలిగిన గొప్ప దేశం. మన మధ్య భిన్నత్వం ఉన్నా మనందరినీ కలిపేది భారతీయత అని, మనకు మన రాష్ట్రం మీద ప్రేమ ఉండాలి. మన ప్రాంతం మీద ప్రేమ ఉండాలి. కానీ అన్నిటికంటే ముందు మనం భారతీయులం అనే గర్వం ఉండాలి. ఈ రోజు మీరు చేతిలో పట్టుకున్న తిరంగా కేవలం ఒక జెండా కాదు. ఇది మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు గుర్తు. ఇది మన సైనికుల ధైర్యానికి గుర్తు. ఇది 140 కోట్ల భారతీయుల ఐక్యతకు ప్రతీక. కాబట్టి ఈ జెండాను ఎప్పుడూ గౌరవిద్దాం. మన దేశాన్ని గర్వపడేలా చేసే పౌరులుగా ఎదుగుదాం. మన జెండా ఎప్పుడూ ఎగురుతూనే ఉండాలి... మన భారతదేశం ఎప్పుడూ అభివృద్ధి చెందుతూనే ఉండాలి... మన యువత దేశానికి బలంగా నిలవాలి అని సందేశం ఇచ్చారు, భారత్ మాత కి జై, వందేమాతరం నినాదాలతో బంటుమిల్లి మార్మోగిపోయింది ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల అధ్యక్షులు జల్లూరి కిరణ్ గుప్త కృతివెన్ను మండల అధ్యక్షులు కొక్కిలిగడ్డ యేసు రాజు బంటుమిల్లి మండల ఇన్చార్జి ఘంటా సతీష్ గారు, జిల్లా పార్టీ కార్యదర్శి ఇల్లూరి నాగబాబు బంటుమిల్లి మండల మాజీ అధ్యక్షుడు మల్లేశ్వరం మార్కెట్ యార్డు డైరెక్టర్ బండ్రెడ్డి నాగ రామాంజనేయులు, ఎ స్ సి మోర్చా జిల్లా సెక్రటరీ గుమ్మడి రాజు కృతివెన్ను శివాలయం బోర్డ్ మెంబర్ దాసరి వెంకట శ్రీనివాసరావు బంటుమిల్లి మండల ప్రధాన కార్యదర్శి కుందుర్తి వినయ్ సంతోష్ ఉపాధ్యక్షులు సి హెచ్ నాగేశ్వర రావు పుప్పాల యే-సు ప్రభు కుమార్ మండల సెక్రటరీ కంతేటి కృష్ణ ఆంజనేయ, పాశం శ్రీనివాసరావు అర్జ సురేష్, పులివర్తి బ్రహ్మకాంత్ జల్లూరి బాల బాలాజీ, కన్నా సుబ్బయ్య, పెడన టౌన్ మండల అధ్యక్షులు ప్రత్తిపాటి వెంకటరమణ, జనసేన బంటుమిల్లి మండల అధ్యక్షులు ర్యాలీ సత్యనారాయణ, యడవల్లి రుకేష్ పయ్యావుల నాగంజనేయులు షేక్ బాజన్ భూపతి రమేష్ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు బంటుమిల్లి కృతివెన్ను మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# నగరంలో హుషారు పిట్టలు చిత్ర యూనిట్ సందడి

● పిల్లల పెంపకం బాధ్యత తల్లిదండ్రులపై ఎలా ఉండాలి? ● తల్లిదండ్రుల మనోభావాలకు వ్యతిరేకంగా పిల్లలు ప్రవర్తిస్తే జీవితంలో ఎదురయ్యే సమస్యలు ఏమిటి? ● అనే కథాంశంతో తీసిన ఈ చిత్రం రేపు 15వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుందని అఖిలాంధ్ర ప్రేక్షకులు చిత్రాన్ని వీక్షించి విజయవంతం చేయాలని హీరో అన్ష్, హీరోయిన్ వాసవి గణేషన్, దర్శకుడు భిక్షుయాదవ్ కోరారు...






**విజయవాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** నగరంలో హుషారు పిట్టలు చిత్ర యూనిట్ సందడి చేసింది, బెంజ్ సర్కిల్ ట్రెండ్ సెట్ మాల్ లోని క్యాపిటల్ సినిమాస్ లో ప్రివ్యూ షోను హుషారు పిట్టలు చిత్రాన్ని ప్రేక్షకులతో కలిసి హీరో అన్ష్ , హీరోయిన్ వాసవి గణేషన్, దర్శకుడు భిక్షుయాదవ్ వీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరో అన్ష్, హీరోయిన్ వాసవి గణేషన్ మాట్లాడుతూ హుషారు పిట్టలు చిత్రం రేపు 15వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. ఈ చిత్రాన్ని కుటుంబ సమేతంగా వీక్షించ వచ్చని ఏ విధమైన అసభ్యకర సన్నివేశాలు లేవని స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన ట్రైలర్లో బోల్డ్ సన్నివేశాలు ఉన్నాయని రూమర్లు వచ్చాయని అయితే చిత్రంలో ఆ విధమైన సన్నివేశాలు ఉండవని వివరించారు. చిత్రంలో వచ్చే కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాయని చెప్పారు. చిన్న చిత్రాన్ని వీక్షించి విజయవంతం చేయాలని ప్రేక్షకులను కోరారు... అనంతరం దర్శకుడు భిక్షుయాదవ్ మాట్లాడుతూ ..పరిపక్వత లేని వయసులో హద్దులు దాటిన ప్రేమను తల్లిదండ్రులు ఎలా కట్టడి చేశారు? చిట్టి, రవి ప్రేమను పెద్దలు అంగీకరించారా? పిల్లల పెంపకం బాధ్యత తల్లిదండ్రులపై ఎలా ఉండాలి? తల్లిదండ్రుల మనోభావాలకు వ్యతిరేకంగా పిల్లలు ప్రవర్తిస్తే జీవితంలో ఎదురయ్యే సమస్యలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే హుషారు పిట్టలు సినిమా కథ అని అన్నారు.... ఈ కార్యక్రమంలో సురేష్ మూవీస్ డిస్ట్రిబ్యూటర్ మేనేజర్ ఎమ్ వి ఎస్ భగవాన్, క్యాపిటల్ సినిమాస్ జనరల్ మేనేజర్ లోకేష్ పాల్గొన్నారు

## దుండిగల్ మండలంలో రూ.కోట్ల విలువైన

# ప్రభుత్వ భూముల కబ్జా!

### చర్చి గాగిల్లాపూర్ సర్వే నంబర్ 214, డిపోచంపల్లి సర్వే నంబర్ 120 లో అక్రమ నిర్మాణాలు

● దొంగ పట్టాలతో బురిడీ కొట్టిస్తున్న అక్రమార్కులు..

● కంటితుడుపు చర్యలతో మభ్యపెడుతున్న రెవెన్యూ యంత్రాంగం



● ఫిర్యాదులు చేసినా పట్టించుకోని వైనం.. అధికారు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు



సర్వే నంబర్ 214 చర్చి గాగిల్లాపూర్







**దుండిగల్, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** దుండిగల్ మండల్ పరిధిలోని సర్కారు భూములకు రక్షణ కరువైంది. అక్రమార్కులు యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తూ, దొంగ పట్టాలను సృష్టించి కోట్లాది రూపాయల విలువైన భూములను హాంఫట్ చేస్తున్నారు. మండల పరిధిలోని చర్చి గాగిల్లాపూర్ సర్వే నంబర్ 214, అలాగే డిపోచంపల్లి సర్వే నంబర్ 120 లలో ఉన్న ప్రభుత్వ భూములపై కబ్జాదారుల కన్ను పడింది. ఎలాంటి అనుమతులు, అసలైన పట్టా పత్రాలు లేకపోయినప్పటికీ, నకిలీ కాగితాలను సృష్టించి అక్రమంగా గదులు (రూములు), ప్రహరీ గోడల నిర్మాణం చేపడుతున్నారు. భూమి విలువ రోజురోజుకూ ఆకాశాన్ని తాకుతుండటంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు.

**రెవెన్యూ అధికారుల వత్తాసు.. చేతులు తడుపుకున్నారా?..** ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కబ్జాదారులు చూపిస్తున్న నకిలీ పట్టాలను నిజమైనవిగా నమ్మి అధికారులు వారికి అనుకూలంగా వ్యవహరిస్తుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అసలైన భూమి వివరాలు, రికార్డులు చేతిలో ఉన్నప్పటికీ అధికారులే 'వాటికి పట్టాలు ఉన్నాయి' అంటూ అబద్ధపు మాటలు చెబుతూ కబ్జాదారులకు వత్తాసు పలకడం వెనుక ఉన్న అంతరార్థం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల తీరు 'కంచే చేను మేసిన చందంగా' తయారైందని, ఈ వ్యవహారంలో భారీగా చేతులు తడిసాయని స్థానికులు బహిరంగంగానే ముక్కున వేలేసుకుంటున్నారు.

**కంటితుడుపు కూల్చివేతలు.. ఉన్నతాధికారులు స్పందించేనా? అర్ధంతరంగా కూల్చివేతలు.. కుంటి సమాధానాలు!** ప్రభుత్వ భూముల ఆక్రమణలపై స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు పలుమార్లు ఆధారాలతో సహా ఫిర్యాదులు చేసినప్పటికీ రెవెన్యూ యంత్రాంగంలో చలనం రావడం లేదు. అధికారులపై ఒత్తిడి పెరిగినప్పుడు మాత్రం క్షేత్రస్థాయికి వెళ్లి ఏదో ఒక చిన్న ప్రహరీ గోడను కూల్చివేసి, మిగిలిన అక్రమ నిర్మాణాలను అలాగే వదిలేయడం పరిపాటిగా మారింది. అక్రమ గదులను ఎందుకు కూల్చలేదు అని స్థానికులు ప్రశ్నిస్తే.. "సమయం వచ్చినప్పుడు కూలుస్తాంలే" అంటూ అధికారులు బాధ్యతారాహిత్యంగా, కుంటి సమాధానాలు చెబుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

**తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలకు సవాల్!..** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇక్కడి రెవెన్యూ అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలకే సవాలు విసురుతున్నారు. అక్రమార్కులతో కుమ్మక్కై కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తిని పరాధీనం చేస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

**ఉన్నతాధికారులైనా చర్యలు తీసుకుంటారా?..**

దుండిగల్ మండలంలో రోజురోజుకూ పడగవిప్పుతున్న ఈ భూకబ్జాలు, వాటికి యథేచ్ఛగా సహకరిస్తున్న అధికారుల తీరుపై జిల్లా ఉన్నతాధికారులు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపించాలి. చర్చి గాగిల్లాపూర్ సర్వే నంబర్ 214, డిపోచంపల్లి సర్వే నంబర్ 120 లలో జరిగిన అక్రమ నిర్మాణాలను తక్షణమే నేలమట్టం చేసి, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని, అలాగే కబ్జాదారులకు సహకరిస్తున్న అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా రెవెన్యూ యంత్రాంగం తమ పనితీరు మార్చుకుంటుందో లేదో వేచి చూడాల్సిందే.



తాత్కాలికంగా ప్రహరీ మాత్రమే కూల్చివేసి రూమ్ము అలాగే వదిలేసి సర్వేనెంబర్ 120 డిపోచంపల్లి







# శ్రీశ్రీశ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవారికి బోనాల పండుగ సందర్భంగా ఒడి బియ్యం సమర్పణ

● భక్తుల అన్న ప్రసాదాల కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్, బేరి రామచందర్ యాదవ్





**హైదరాబాద్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి, నేతాజీ నగర్ లో శ్రీశ్రీశ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవారి ఘనంగా బోనాల పండుగ కార్యక్రమంలో భాగంగా భక్తులు సమర్పించిన ఒడిబియ్యం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు నైవేద్యముగా ఉండి అన్న ప్రసాదాలు భక్తులకు సమర్పించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు కార్యక్రమంలో శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి.జగదీశ్వర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రఘు నందన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరి మీద ఉండాలి అందరూ ఐక్యమత్యంతో ఆనందంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దయాకర్ యాదవ్, కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరి మీద ఉండాలి సకాలంలో వర్షాలు పడాలి పాడిపంటలు బాగుండాలి అందరూ ఆయురారోగ్యం ఉండాలి విద్యార్థులు చదువులో రాణించాలి వ్యాపార ఉద్యోగ రంగాల్లో అందరు దినదిన అభివృద్ధి చెందాలని అమ్మ వాళ్ళని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపినారు. ప్రతి ఏటా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని, అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని అమ్మవారి వేడుకున్నారు. సాయిబాబా ఆలయ ప్రధానార్చకులు జోషి రాఘవేంద్ర శర్మ, కే నరసింహ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, అన్నదొర, యోగా గురువు గారెల వెంకటేష్ ముదిరాజ్, తెలుగు సుభాష్ ముదిరాజ్, సత్యమ్మ, మని మేఘమాల, చిట్టెమ్మ, లాల్ రెడ్డి, శారద, రాధా రాణి రెడ్డి, జయ రెడ్డి, గంగమ్మ, రేణుక, శాంతాబాయి నాయక్, మనోజ్ కొత్త ముదిరాజ్, అంజిరెడ్డి, రాములు నాయక్, బాలరాజ్ నాయక్,కుమార్ నాయక్, బిమ్లా నాయక్ యశోద నాయక్, నరేష్ నాయక్, సురేష్ నాయక్, ప్రమోద్ నాయక్, సాయి కుమార్ నాయక్, మల్లేష్ ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, సంతోష్ కుర్మా, మహేష్ కురుమ, బేరి శ్రీనివాస్ యాదవ్ యాదయ్య కుర్మా, శీను కురుమ, యువత డిజే బువన్, రాజు, లవణాచారి, కమల్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజన్, సేవాదళ్ నాయకుడు నర్సింగ్ రావ్, పాల్గొని విజయవంతం చేశారు.

# సీడ్ యాక్సెస్ రోడ్డు, స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవం సందర్భంగా చంద్రబాబు తీవ్ర భావోద్వేగం



**అమరావతి,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో సువర్ణాధ్యాయం ఆవిష్కృతమైంది. రాజధాని రవాణా వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్డు రెండో దశతో పాటు, విజయవాడ-మంగళగిరి హైవేను అనుసంధానిస్తూ బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మించిన నూతన స్టీల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రారంభించారు. ఉండవల్లి వద్ద ప్రత్యేక శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం, అనంతరం స్వయంగా కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జి నిర్మాణాలు, రహదారి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులు, స్థానికులను ఉద్దేశించి ఆయన అత్యంత భావోద్వేగంగా ప్రసంగించారు. రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములిచ్చిన అన్నదాతలు చేసింది కేవలం భూత్యాగం మాత్రమే కాదని, రాబోయే తరాలకు, ప్రపంచానికే ఆలోచింపజేసే ఒక గొప్ప స్ఫూర్తినిచ్చారని సీఎం చంద్రబాబు కొనియాడారు. రాజధాని నిర్మాణంలో రైతులను నేరుగా భాగస్వాములను చేయాలనే మహోన్నత ఆలోచనతోనే తాము ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన గుర్తుచేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188